www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
27 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:314

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..!

పొలిట్రిక్స్ 3లో

- అధికార పార్టీని ఓడించేందుకు 'హస్తం'పార్టీ వ్యూహాలు
- కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్న ఝాన్సీరెడ్డి
- గ్రామ గ్రామాన సుడిగాలి పర్యటనలు, సమావేశాలు
- ప్రజల కోసం 70 ఎకరాలిచ్చిన.. కనీసం 7 ఎకరాలు ఇవ్వగలవా?
- 9 ఏండ్లలో అభివృద్ధి ఇదేనా? అంటూ ఎర్రబెల్లిపై ఫైర్
- ఝాన్సీ రెడ్డి రాకతో నియోజకవర్గ క్యాడర్‌లో కొత్త జోష్





# ఎస్సీ 18% ఎస్టీ 12% రిజర్వేషన్లు

## చేవెళ్ల వేదికగా దళిత డిక్లరేషన్

- రూ.12లక్షలతో దళిత బంధు.
- టెన్త్ పాసైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.10వేలు
- అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు.
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- 12 సూత్రాలు అమలు చేస్తాం
- పోరాటం ప్రజలది.. క్రెడిట్ కేసీఆర్ ది
- తెలంగాణ తెగువ చూసి సోనియా రాష్ట్రమిచ్చారు
- కేసీఆర్ను సాగనంపేందుకు సిద్ధం
- ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కేసీఆర్ ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని, తెలంగాణ ఉద్యమాన్ని తలుచుకుంటే దుఖం వస్తుందని, ఉద్యమంలో వేలాది మంది అమరులయ్యారని, కానీ తెలంగాణ రాష్ట్రంలో ఒకే కుటుంబం లాభపడిందని ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే అన్నారు. తెలంగాణ ప్రజల కోసం సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చారని, తెలంగాణ తెచ్చే శక్తి కేసీఆర్‌కు ఎక్కడిది అని ప్రశ్నించారు. చేవేళ్ల ప్రజాగర్జన సభలో ఖర్గే మాట్లాడారు. తెలంగాణ కోసం కొట్లాడినవాళ్లే ఇప్పుడు కనిపిస్తున్నారని, కేసీఆర్ను గద్దె దింపేందుకే అంతా ఏకమై వచ్చారన్నారు. కేసీఆర్‌కు బలం ఇచ్చింది తామేనని, తమకు మద్దతు ఇవ్వాల్సిన కేసీఆర్ ఇవ్వడం లేదని, తెలంగాణ ఏర్పాటు క్రెడిట్ అంతా నాదే అన్నట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు సోనియా నివాసానికి వచ్చి ధన్యవాదాలు తెలిపారని కానీ, రాష్ట్రంలో మోసం చేశారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, కర్ణాటకలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తున్నామని, తెలంగాణలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని, సోనియా, రాహుల్ చెప్పిన మాటను అమలు పరచి చూపిస్తారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కన్యాకుమారీ నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేశారని, అది కాంగ్రెస్ పార్టీ శక్తి అని అన్నారు.

**బీజేపీతో కేసీఆర్కు ఒప్పందం**

రాష్ట్రానికి ఆదివారం కేంద్రమంత్రి అమిత్ షా వస్తున్నారని, ఇన్ని ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని అడుగుతాడని మల్లిఖార్జున ఖర్గే అన్నారు. కేసీఆర్ పార్టీకి బీజేపీతో అంతర్గత ఒప్పంది ఉందని, కేసీఆర్ బీజేపీని, బీజేపీ కేసీఆర్‌ని అందుకే ఏం అనడం లేదని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లో ప్రకటించిన 12 హామీలు అమలు చేస్తామని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేస్తే.. తనవల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ చెబుతున్నారని విమర్శించారు. సోనియాతో ఫొటో తీసుకుని బయటకు వచ్చి మాట మార్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలను మోడీ ఎన్నిసార్లు తిడతారని ప్రశ్నించారు. దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశానికి ఏం చేశాయని నిలదీశారు. నెహ్రూ, పటేల్ కలిసి చిన్న చిన్న రాజ్యాలను ఏకం చేశారని, 53 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశాన్ని బలోపేతం చేశామని అన్నారు. హైదరాబాద్ సంస్థానానికి స్వేచ్ఛ కల్పించింది కాంగ్రెస్. మా పార్టీ

..మిగతా |2| లో

# సంస్కృతికి ప్రజలను సమైక్యపరిచే సత్తా

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**విశాల భారతి, నేషనల్ బ్యూరో:** పూర్వ సంస్కృతికి భౌతిక విలువ ఉందని, అంతేకాకుండా అది దేశ చరిత్ర, గుర్తింపు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. తమ సాంస్కృతిక వారసత్వ సంపదకు చేరువై, ఆస్వాదించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. సాంస్కృతిక వారసత్వం అంటే కేవలం శిలలపై చెక్కినది మాత్రమే కాదని, తరతరాల నుంచి వస్తున్న ఆచార, సంప్రదాయాలు; పండుగలు కూడానని

..మిగతా |2| లో


# తెలుగు చలనచిత్ర రంగానికి గర్వకారణం

- తెలుగు సినిమా భారతీయ సినిమాలతో పోటీపడుతోంది
- అల్లు అర్జున్ కృషి గొప్పది
- నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ విన్నర్స్ కి
- సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,విశాలభారతి:** తెలుగు చలన చిత్రాలకు పలు విభాగాల్లో జాతీయ అవార్డులు దక్కడం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. విలక్షణమైన రీతిలో అత్యుత్తమ నటన ద్వారా ఉత్తమ జాతీయ నటుడుగా అవార్డు దక్కించుకున్న సినీ హీరో అల్లు అర్జున్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అల్లు అర్జున్ నటనా ప్రతిభతో మొట్ట మొదటి జాతీయ అవార్డు పొందిన తొలి తెలుగు చలన చిత్ర నటుడు కావడం.. తెలుగు చలన చిత్ర రంగానికి గర్వకారణమని

..మిగతా |2| లో



# స్వదేశీ పరిజ్ఞానంతో ఆదిత్య ఎల్-1 మిషన్

**సెప్టెంబర్ 2న నింగిలోకి**

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** చంద్రయాన్3 ప్రయోగ విజయవంతమైన తర్వాత భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉత్సాహంతో మరి కొన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగం చేపట్టనున్నది. సెప్టెంబర్ 2న ఈ ప్రయోగం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఈ మిషన్ ద్వారా సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపనున్నది. సూర్యుడి పుట్టుక, అక్కడి పరిస్థితులను గుట్టు విప్పేందుకు ఆదిత్య ఎల్ 1 ప్రయోగం చేపడుతుండగా.. ఈ శాటిలైట్‌ను భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజ్ పాయింట్ 1 వద్ద కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఉపగ్రహం ద్వారా అతి దగ్గరి నుంచి సౌర వ్యవస్థపై నిఘా పెట్టి.. సౌర తుఫానులు, సూర్యుడి పుట్టుక, అక్కడి వాతావరణం, పరిస్థితులపై అధ్యయనం చేయనున్నది. ఇందు కోసం ఏడు పేలోడ్‌స్‌ను

..మిగతా |2| లో

# రెరా కొరడా.. ఇకపై కఠిన చర్యలే

- నిబంధనల అమలులో రాజీ లేదు
- రెరా, బిల్డింగ్ అనుమతులు ఉంటేనే కొనుగోలు చేయాలి
- పలు రియల్ సంస్థలకు రెరా షోకాజ్ నోటీసులు.

2




# వెన్నుపోటు పొడిచే తత్వం లేదు

## నేను పార్టీ ని ఏం అనలేదు

- ప్రజలు నాకు రాజకీయ ప్రాణభిక్ష పెట్టారు
- వారం తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా
- తిరుమల నుంచి ఇంటికి చేరుకున్న మైనంపల్లి
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**హైదరాబాద్,విశాలభారతి:**

మెదక్ ప్రజలు తనకు రాజకీయ ప్రాణభిక్ష పెట్టారని, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మేడ్చల్ జిల్లా దూలపల్లిలోని ఆయన నివాసానికి ఇవాళ పెద్ద ఎత్తున భారాస కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఇటీవల తిరుమలలో మంత్రి హరీశ్ రావుపై మైనంపల్లి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తన కుమారుడు రోహిత్‌కు మెదక్ అసెంబ్లీ టికెట్‌ను నిరాకరించడంతో అనుసరించాల్సిన వ్యూహాలపై అనుచరులతో మైనంపల్లి చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'జీవితంలో స్థిరపడటం అంటూ ఉండదు. చనిపోయిన తర్వాతే జీవితంలో స్థిరపడినట్లు. టీడీపీ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా 8 ఏళ్లు పనిచేశా. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో ఉన్నా. ఏ పార్టీలో ఉన్నా. వెన్నుపోటు పొడిచే అలవాటు నాకు లేదు. ప్రాణం పోయే వరకు మాటపైనే ఉంటా. మెదక్ ప్రజలు నాకు రాజకీయ ప్రాణభిక్ష పెట్టారు. నేనూ ఎప్పుడూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను తిట్టలేదు. అంతా కలిస్తేనే తెలంగాణ సాకారమైంది. బీఆర్ఎస్‌ను ఏమీ అనలేదు.. పార్టీ కూడా నన్ను ఏమీ అనలేదు. మల్కాజిగిరిలో వారం రోజుల పాటు అనుచరులందరినీ కలుస్తాను. కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. వారం తర్వాత మీడియాను పిలిచి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా. నా కొడుకుకు 25 ఏళ్లు. ఇంకా భవిష్యత్ ఉంది. భారత్‌లో పోటీతత్వం ఉంది.. నా కొడుకు నా కంటే ఎక్కువ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మెదక్‌లో నా కుమారుడు తిరిగి ప్రజాభిప్రాయం కోరతాడు'అని మైనంపల్లి వెల్లడించారు.



# రాష్ట్రంలో పెట్టుబడులను రెట్టింపు చేసిన కోకా కోల

- సిద్దిపేట ప్లాంట్ లో అదనంగా 647 కోట్ల పెట్టుబడి
- వరంగల్/ కరీంనగర్ లో నూతన తయారీ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధత
- స్వల్ప కాలంలోనే పెట్టుబడులను రెట్టింపు

**విశాలభారతి, వెబ్ డెస్క్:**

తెలంగాణ రాష్ట్రంలో కోకా కోల సంస్థ భారీ ఎత్తున పెట్టుబడులను ప్రకటించింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా కార్యకలాపాలను విస్తరించేందుకు పెట్టుబడులు పెడుతున్న సంస్థ తాజాగా తన అదనపు పెట్టుబడుల ప్రణాళికలను ప్రకటించింది. పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు తో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జరిగిన సమావేశంలో సంస్థ తన ప్రణాళికలను తెలియజేసింది. కోకాకోల సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ మేక్ గ్రివి మంత్రి కేటీఆర్ తో సమావేశమయ్యారు. తమ సంస్థకు ప్రపంచంలో మూడవ అతిపెద్ద మార్కెట్ భారతదేశం అని, భారత్లో తమ కార్యకలాపాలను, వ్యాపారాన్ని మరింతగా విస్తరించే వ్యూహంతో ముందుకు పోతున్నామని తెలిపారు. అందులో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్లు ఆయన మంత్రి కేటీఆర్ కి

..మిగతా |2| లో



కార్యకర్తల అభిప్రాయం మేరకే

# నకిరేకల్ అభ్యర్థి ఎంపిక

- బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలా?
- లింగయ్య, వీరేశం నియోజవర్గాన్ని ఆగం చేశారు
- ఈ నెల 28న మరోసారి చర్చించి నిర్ణయం
- నకిరేకల్ నాకు రెండో కన్ను.. నేను చెప్పిన వారికే టికెట్
- కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# జనగామపై వీడని పీటముడి!!

- అవినీతి ఆరోపణల నేపథ్యంలో సిట్టింగ్ కు మొండిచెయ్యి
- ఓవరాక్షన్, చిల్లర మాటలతో 'పల్లా'కు ఛాన్స్ గల్లంతు!
- 'పోచంపల్లి'కి సీటు ఇవ్వాలని పార్టీ క్యాడర్ డిమాండ్
- వివాదరహితుడిగా పేరుండడంతో సీటు దక్కే అవకాశం

పొలిట్రిక్స్ 3లో

# సంస్కృతికి ప్రజలను సమైక్యపరిచే సత్తా


**మొదటిపేజీ తరువాయి**

తెలిపారు. వారణాసిలో జరిగిన జీ20 దేశాల సాంస్కృతిక శాఖ మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వారణాసి (కాశీ)లో ఈ సమావేశం జరుగుతున్నందుకు మోదీ హర్షం వ్యక్తం చేశారు. కాశీ అంటే విజ్ఞానం, కర్తవ్యం, సత్యం యొక్క ఖజానా అని అందరికీ తెలుసునని చెప్పారు. ఇది భారత దేశానికి సాంస్కృతిక, ఆధ్యాత్మిక రాజధాని అని చెప్పారు. గంగా నది వద్ద గంగమ్మ తల్లికి హారతి కార్యక్రమంలో పాల్గొనాలని అతిథులందరినీ కోరారు. కాశీలో లభించే నోరూరించే రుచికరమైన వంటకాలను రుచి చూడాలని కోరారు. ప్రజలను సమైక్యపరిచే సత్తా సంస్కృతికి ఉందన్నారు. భారత దేశంలో ప్రాచీన, వైవిధ్యభరితమైన సంస్కృతి ఉందని, అది తమకు గర్వకారణమని తెలిపారు. పైకి కనిపించని సాంస్కృతిక వారసత్వ సంపదకు కూడా తాము గొప్ప విలువ ఇస్తామని చెప్పారు. వారసత్వంగా వస్తున్న పూర్వ సంస్కృతికి సంబంధించిన ప్రదేశాలను పునరుద్ధరించి, కాపాడుకోవడం కోసం భారత దేశం కృషి చేస్తోందన్నారు. సంస్కృతి అందరినీ కలుపుతుంది అనే కార్యక్రమాన్ని జీ20 సాంస్కృతిక మంత్రులు ప్రారంభించినట్లు తెలిపారు.

# తెలుగు చలనచిత్ర రంగానికి గర్వకారణం

**మొదటిపేజీ తరువాయి**

సీఎం పేర్కొన్నారు. నాటితరం గొప్ప నటుడు అల్లు రామలింగయ్య వారసుడుగా.. విలక్షణ నటులైన చిరంజీవి స్ఫూర్తితో నేటితరం నటుడుగా స్వశక్తితో ఎదిగిన అల్లు అర్జున్ కృషి గొప్పదని అన్నారు. అదే సందర్భంలో.. తన సృజనాత్మక రచనతో సినీ పాటల సాహిత్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్కు, ఉత్తమ సినీ సాహిత్యానికి జాతీయ అవార్డు దక్కడంతో కేసీఆర్ హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్, ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ కాళభైరవ, ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ పురుషోత్తమాచార్యులుతో పాటు ఆయా విభాగాల్లో జాతీయ అవార్డులు పొందిన పలు సినిమాలకు చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో హైదరాబాద్ కేంద్రంగా తెలుగు సినిమా భారతీయ సినిమాలతో పోటీపడుతోందని పేర్కొన్నారు. తెలుగు చిత్ర రంగాభివృద్ధి కోసం ప్రభుత్వం తన వంతు కృషి కొనసాగిస్తూనే ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభిన్న సంస్కృతుల మేళవింపుతో భవిష్యత్తులో తెలుగు సినిమా విశ్వవ్యాప్తంగా మరింతగా విస్తరించాలని సీఎం ఆకాంక్షించారు.



# స్వదేశీ పరిజ్ఞానంతో ఆదిత్య ఎల్-1 మిషన్

**మొదటిపేజీ తరువాయి**

తీసుకెళ్లనున్నది. ఫోటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, సూర్యుడి బయటి పొర (కరోనా)పై అధ్యయనంలో చేయడంలో ఉపయోగపడనున్నాయి. ఆదిత్య ఎల్ 1 పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో చేపడుతున్నది. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ , పుణె ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ ఈ మిషన్ కోసం పేలోడ్స్‌ను అభివృద్ధి చేశాయి. ప్రయోగం కోసం రెండువారాల కిందటే పేలోడ్స్ ఏపీ శ్రీహరికోటలోని ఇస్రో స్పేస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. వచ్చే నెల 2న ప్రయోగం జరిగే అవకాశం ఉందని ఇస్రో వర్గాలు తెలిపాయి.

# రాష్ట్రంలో పెట్టుబడులను రెట్టింపు చేసిన కోకా కోల

**మొదటిపేజీ తరువాయి**

తెలియజేశారు. ఇందులో భాగంగా అమీన్పూర్ వద్ద సంస్థకు ఉన్న భారీ బాటిలింగ్ ప్లాంట్ విస్తరణ కోసం గతంలోనే 100 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టమన్నారు. దీనికి అదనంగా సిద్దిపేట జిల్లాలో 1000 కోట్ల రూపాయలతో నూతన బాటిలింగ్ ప్లాంట్ నిర్మాణం కోసం ఏప్రిల్ నెల 22 లో తెలంగాణ ప్రభుత్వంతో ఒక ఎం ఓ యు కూడా కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ మేరకు అక్కడ సంస్థ నిర్మాణ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సహకారం, తమ ప్లాంట్ నిర్మాణంలో వేగం, ఈ ప్రాంతంలో వ్యాపార వృద్ధిని దృష్టిలో ఉంచుకొని కోకా కోలా సంస్థ అదనంగా మరో 647 కోట్ల రూపాయలను ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిద్దిపేట జిల్లా ప్లాంట్ లో పెట్టేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ప్లాంట్ డిసెంబర్ 24 నాటికి పూర్తి అవుతుందని తెలిపింది. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో తాజాగా రెండవ నూతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఇందులో భాగంగా కరీంనగర్/ వరంగల్ ప్రాంతంలో ఈ తయారీ కేంద్రం వచ్చే అవకాశం ఉందని సంస్థ తెలియజేసింది. ప్రతిపాదిత నూతన తయారీ ప్లాంట్ పెట్టుబడితో కలుపుకుంటే తెలంగాణ రాష్ట్రంలో కోకాకోల సంస్థ దాదాపుగా 2500 కోట్లకు పైగా పెట్టుబడులను తెలంగాణ రాష్ట్రంలో పెట్టినట్లు అవుతుందని కోకాకోల సంస్థ మంత్రి కేటీఆర్ కు తెలిపింది. ఈ మధ్యకాలంలో సంస్థ తరపున అత్యంత తక్కువ కాలంలో వేగంగా విస్తరించిన ప్రాంతంగా తెలంగాణ నిలుస్తుందని సంస్థ ఉపాధ్యక్షులు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయనిడానికి తాజాగా కోకా కోల సంస్థ ప్రకటించిన అదనపు పెట్టుబడి సాక్ష్యంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు తెలియజేశారు. ఒకవైపు ఐటీ మరియు ఐటీ అనుబంధ రంగాలతో పాటు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ అనుబంధ రంగాలే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోస్పేస్ డిఫెన్స్ వంటి రంగాల్లోనూ భారీగా పెట్టుబడులను తెలంగాణ ఆకర్షించిందన్నారు. తాజాగా అంతర్జాతీయ దిగ్గజ సంస్థ కోకా కోల తెలంగాణ రాష్ట్రంలో తన పెట్టుబడులను రెట్టింపు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే సంస్థ ప్రతిపాదిస్తున్న నూతన రెండవ తయారీ కేంద్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని కోకాకోల సంస్థ ఉపాధ్యక్షులు మేక్ గ్రీవికి తెలియజేశారు.

# ఎస్సీ 18% ఎస్టీ 12% రిజర్వేషన్లు

## చేవెళ్ల వేదికగా దళిత డిక్లరేషన్



**మొదటిపేజీ తరువాయి**

అని, పటేల్, నెహ్రూ కలిసి హైదరాబాద్ సంస్థానం ఇండియాలో కలిపారని, భారత రాజ్యాంగాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని, ఐఐటీ, ఐఐఎం ఇచ్చింది కాంగ్రెస్." అని ఖర్గే అన్నారు.

**అన్ని పథకాలు మా హయాంలోనే..**

దేశంలో ఆహార భద్రత చట్టాన్ని తామే తెచ్చామని, తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులను ఎవరు నిర్మించారో తెలుసుకోవాలని ఖర్గే కోరారు. తమ ప్రభుత్వం చేసిన పనుల వల్లే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని, భూ సంస్కరణలు అమలు చేసి జమీందారీ వ్యవస్థను నిషేదించామని, బ్యాంకులను జాతీయరణ చేసింది కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. దేశంలో నరేగా చట్టం తెచ్చింది ఎవరని, పేదలంతా కడుపునిండా బువ్వ తింటున్నారంటే అదంతా కాంగ్రెస్ ప్రభుత్వ చలువ అని అన్నారు. హైదరాబాదులో అనేక సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని, దేశంలోని ప్రముఖ కంపెనీలను కాంగ్రెస్ ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరి చేతిలో సెల్ఫోన్ ఉందంటే రాజీవ్ గాంధీనే కారణమని అన్నారు. హరిత విప్లం, శ్వేత విప్లవం కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని, తాము చేపట్టిన కార్యక్రమాల వల్లే మహిళా అక్షరాస్యత 65శాతమైందని, విద్యా, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలు చేపట్టాం అని మల్లికార్జున ఖర్గే వివరించారు. ప్రజాస్వామ్య దేశం వల్లే తాను కాంగ్రెస్ అధ్యక్షుడిని అయ్యానన్నారు. కేసీఆర్.. బయట భాజపాను తిడతారని, లోపల మంతనాలు జరుపుతారని విమర్శించారు.

**ఎస్సీ వర్గీకరణ చేస్తాం : పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చదువుతుండడంతో తన జన్మ ధన్యమైనట్లు భావిస్తున్నానని చెప్పారు. పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చారని, కేసీఆర్ పాలనలో దళితులు, గిరిజనులు మోసపోయారన్నారు. వీరిని ఆదుకునేందుకే ఖర్గే ఇక్కడకు వచ్చారన్నారు. తాము ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ సూచనల మేరకు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దళిత, గిరిజనులను ఆదుకోవడానికే ఈ ఎస్సీ డిక్లరేషన్ అన్నారు. కాగా, అంతకుముందు, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. దళితులు, గిరిజనులను ఆదుకునేందుకే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తున్నామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. చేవెళ్ల సభలో ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే చేతుల మీదుగా దళిత డిక్లరేషన్ ప్రకటించారు. ఈ సభకు వచ్చిన ఖర్గే.. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేవెళ్ల ప్రజాగర్జన సభలో చేరికలు మొదలయ్యాయి. ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆర్మూర్ నేతలు గోర్త రాజేందర్, వినయ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కోట శ్రీనివాస్ చేరారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తర్వాత రేవంత్ రెడ్డి చదివి వినిపించారు. 'అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షలు , కాంట్రాక్ట్ పనుల్లో రిజర్వేషన్లు , పోడు భూములకు పట్టాలు, ఎస్సీ, ఎస్టీలకు 3 కార్పొరేషన్లు ఏర్పాటు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 6 లక్షలు , కొత్తగా 5 ఐటీడీఏలు ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాస్ అయితే రూ. 10 వేలు, ప్రతి మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు, గ్యాడ్యుయేషన్, పీజీ చదివే విద్యార్థులకు వసతి'అన్ని కల్పిస్తామని డిక్లరేషన్లో పేర్కొన్నారు.

**సీడబ్ల్యూసీలో మరిన్ని అవకాశాలు**

ప్రతిష్ఠాత్మక కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఇంకొంత మంది తెలంగాణ నేతలకు చోటు కల్పిస్తామని ఖర్గే ప్రకటించారు. ఇటీవల ప్రకటించిన జాబితాలో తెలంగాణలో దామోదర రాజనర్సింహ, వంశీచంద్ రెడ్డి, దీప్ దాష్ మున్షీ, మినాక్షీ నటరాజన్, రాజులకు చోటు కల్పించిన ఏఐసీసీ రానున్న రోజుల్లో మరింత మందికి చోటు కల్పిస్తుందన్నారు. గతంలో తెలంగాణ నుండి ఒక్కరి ప్రాతినిధ్యం ఉంటే తాను అధ్యక్షుడిగా అయిన తర్వాత సంఖ్యను ఆరుగురికి చేర్చానన్నారు.

### కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అంశాలు

**ఎస్సీ రిజర్వేషన్ల పెంపు - ఎస్సీ వర్గీకరణ :**

- జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 18శాతానికి పెంపు. ఎస్సీ రిజర్వేషన్లలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణ అమలు కోసం చర్యలు.
- అంబేద్కర్ అభయ హస్తం : ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం అందజేత. వచ్చే ఐదేళ్లలో ప్రతి బడ్జెట్ లో సరిపడా నిధులు కేటాయించి, పూర్తి స్థాయిలో పథకం అమలు.
- ప్రత్యేక రిజర్వేషన్లు : ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ మరియు అన్ని కాంట్రాక్టులలో ఎస్సీలకు 18%, ఎస్టీలకు 12% రిజర్వేషన్లు. ప్రైవేట్ విద్యా సంస్థలలో, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్ల కల్పన.
- ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం: ఇళ్లులేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందజేత. ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఈ పథకం వర్తింపు.
- అసైన్డ్ భూముల పునరుద్ధరణ సమాన హక్కులు : బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి అసైనీలకే అన్నిహక్కులతో పునరుద్ధరణ. ప్రజా ప్రయోజనార్థం, భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం. అవసరమొస్తే అమ్ముకునే, బ్యాంకులో కొదవపెట్టుకునే వీలు.
- పోడు పట్టాల పంపిణీ : 2006లో సోనియా గాంధీ హయాంలో తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ.
- సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం : ఈ పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీలకు ఏటా రూ.25 లక్షలు కేటాయింపు.
- మూడు ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు : మాదిగ, మాల, మరియు ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కు రూ.750 కోట్ల నిధుల మంజూరు.
- మూడు ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు : తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, మరియు ఎరుకుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధుల మంజూరు.
- 5 కొత్త ఐటీడీఏలు తొమ్మిది సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు : మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్ నగర్ లలో 5 కొత్త ఐటీడీఏల ఏర్పాటు. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల స్థాపన.

**– విద్యా జ్యోతులు పథకం :**

- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాసైతే రూ. పది వేలు, ఇంటర్ పాసైతే రూ. 15వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25 వేలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. లక్ష అందజేత. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ,ఎస్టీ యువతకు రూ.5లక్షలు అందజేత.

**రెసిడెన్షియల్ స్కూళ్ళు, హాస్టల్స్, విదేశాల్లో విద్య :**

- ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికి హాస్టల్ సదుపాయ కల్పన. విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ప్రతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



# రెరా కొరడా.. ఇకపై కఠిన చర్యలే

## నిబంధనల అమలులో రాజీ లేదు

- **రెరా, బిల్డింగ్ అనుమతులు ఉంటేనే కొనుగోలు చేయాలి**
- **ప్రీ లాంఛ్, యూడీఎస్ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి**
- **పలు రియల్ సంస్థలకు రెరా షోకాజ్ నోటీసులు.**

**విశాలభారతి, హైదరాబాద్** : నిబంధనలు అతిక్రమించిన రియల్ ఎస్టేట్ సంస్థలకు కఠిన చర్యలను తప్పవని తెలంగాణ రెరా చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ స్పష్టం చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల అనుమతులతోపాటు టీఎస్ రెరా రిజిస్ట్రేషన్ ఉండాలల్సిందేనని, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ప్రీ లాంచింగ్, యూడీఎస్, ఈవోఐ వంటి కార్యక్రమాలతో జరిగే విక్రయాలపై దృష్టి సారించినట్లుగా తెలిపారు. తాజాగా నిబంధనలు పాటించని పలు సంస్థలకు రెరా యంత్రాంగం షోకాజ్ నోటీసులు జారీచేసి 15 రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని పేర్కొంది.

రెరా నిబంధనల ప్రకారం 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ స్థలంలో జరిగే నిర్మాణాలు, ఎనిమిది కంటే ఎక్కువ ప్లాట్లను కలిగిన ప్రాజెక్టులకు రెరా చట్టం వర్తిస్తుందని చైర్మన్ డా. సత్యనారాయణ తెలిపారు. ఆ ప్రాజెక్టులను చేపట్టే సంస్థలు అనుమతులు పొందినప్పటికి రెరాలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రెరా ప్రాజెక్టుల్లోనే కొనుగోలు చేయాలనీ,

రెరా నిబంధనల మేరకు రియల్టర్లు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని, రియ ల్ ఎస్టేట్ ఏజెంట్లు కూడా విధిగా రెరాలో రిజిస్టర్ కావాలని డాక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు.

**నోటీసులు అందుకున్న సంస్థలు...**

- సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలంలోని ఉస్మాన్‌నగర్‌లో 'రాధే పనోరమా' ప్రాజెక్టును ప్రీలాంచింగ్ లో విక్రయిస్తున్నారని రాధే గ్రూప్ రియల్ ఎస్టేట్ సంస్థకు షోకాజ్ నోటీసు జారీచేశారు.
- ఓంశ్రీ సిగ్నెట్ ప్రాజెక్టులో ఏ, బీ, సీ, డీ బ్లాక్‌లకు మాత్రమే రెరాలో రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా 'ఈ' బ్లాక్ నిర్మాణాన్ని చేపట్టడంపై ఓంశ్రీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంస్థకు నోటీసు జారీచేశారు.
- రెరా రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ నంబర్‌ను ప్రదర్శించకుండా కరపత్రాలు, బ్రోచర్లతో ప్రచార కార్యక్రమాలు చేపట్టిన టీఎంఆర్ నిర్మాణ సంస్థకు నోటీసు జారీచేశారు.
- రెరా రిజిస్ట్రేషన్ లేకుండా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని ఎల్లాపూర్‌లో 'లేక్‌వ్యూ' పేరిట ప్లాట్లు విక్రయించిన సువర్ణ భూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు షోకాజ్ నోటీసు జారీచేశారు.
- మైత్రి అంబుజా (సంఘీ అంబుజా) ప్రాజెక్ట్ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా, రెరా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కోహెడ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లాలో ప్రీలాంచ్ ప్రాజెక్టు చేపట్టడంపై రెరా అధికారులు నోటీసులు జారీ చేశారు.



# కేసీఆర్‌కే మా ఓటు..

**- 10 గ్రామ పంచాయతీల తీర్మానం**
**- పత్రాలు ఎమ్మెల్సీ కవితకు అందజేత**

**కామారెడ్డి,విశాలభారతి:** కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌కే ఓటేస్తామమని 10 గ్రామపంచాయతీల ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట, అంకిరెడ్డి పల్లి, నడిమి తండా, వెనకతండా, బోడగుట్టతండా, మైసమ్మ చూరు, రాజకన్‌పేట, వడ్డెరగూడెం, గుండితండా, దేవునిపల్లి పంచాయతీ ప్రతినిధులు ఈ మేరకు తీర్మానం ప్రతులను హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కేసీఆర్‌కు ఓటేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు చేయడం అద్భుతంగా అనిపిస్తోందన్నారు. షబ్బీర్ అలీ వంటి వారు ఎన్ని మాట్లాడినా ప్రజలు సీఎం కేసీఆర్ ను కుల, మత, పార్టీలకు అతీతంగా చూస్తారన్నారు. కామారెడ్డిలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. సోమవారం కామారెడ్డిలో ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగే భారీ సమావేశంలో తాను కూడా పాల్గొంటానని కవిత తెలిపారు. ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, కార్పొరేషన్ల ఛైర్మన్లు ఆయాచితం శ్రీధర్, మఠం భిక్షపతి, మేడే రాజీవ్ సాగర్ పాల్గొన్నారు.



# అభ్యర్థుల జాబితా తీవ్ర నిరాశ కలిగించింది

- **ఆత్మగౌరవం లేని పార్టీలో కొనసాగలేను**
- **బీఆర్ఎస్‌కు మాజీమంత్రి కృష్ణయాదవ్ రాజీనామా**

**హైదరాబాద్,విశాలభారతి:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కృష్ణయాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భారాసకు రాజీనామా చేసినట్టు ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన అభ్యర్థుల జాబితా తనకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. ఆత్మగౌరవం లేని పార్టీలో కొనసాగడం ఇష్టం లేకే పార్టీని వీడుతున్నట్టు తెలిపారు. 2018 నుంచి పార్టీలో ఉన్నప్పటికీ తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ అని మండిపడ్డారు. భూస్వాములకు, పెత్తం దారులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించలేదని ఆరోపించారు. నాలుగైదు రోజుల్లో తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్టు చెప్పారు.



పొలిట్రిక్స్



# బీఆర్ఎస్ కే మా ఓట్లన్నీ

## రాంపూర్ గ్రామం ప్రజల ఏకగ్రీవ తీర్మానం

## తొలి బోణీ మీదే... మీ పెద్ద మనసుకు ధన్యవాదాలు

## మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, విశాలభారతి:**

సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి తనకి అవకాశం కల్పించిన తర్వాత మంత్రి హరీష్ రావు సిద్దిపేట గ్రామీణ మండలం రాంపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం, రెడ్డి కుల సంఘ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన, డంప్ యార్డు, వైకుంఠ ధామం ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు. అభివృద్ధి పనులను వచ్చిన తనకి రాంపూర్ గ్రామ ప్రజలు తమ ఓట్లన్నీ హరీష్ రావు కే అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తొలి బోణీ మీదే , రాంపూర్ గ్రామం లక్ష్మీ గ్రామం అని నా తీర్మాణం చేసినందుకు మీకు ధన్యవాదాలనీ అన్నారు. ప్రజలంతా ఏకతాటిపైకొచ్చి ఏకగ్రీవ తీర్మాణం చేసి మద్దతు తెలపడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చాక సాగు, తాగు నీటికి ఇబ్బందులు తప్పాయని, గతంలో ఎండా కాలం వచ్చిందంటే రాంపూర్ గ్రామంలో బోరు బండ్ల మోత మోగేదని, బాయి దంగని, బోరు ఎండని పరిస్థితి ఉండేదనీ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు మస్తు మాట్లాడతారు. మూడు గంటల కరెంటే సరిపోతదని కాంగ్రెసోళ్లంటారు. ఎలా మాట్లాడుతారో వాళ్ళకే అర్థమైతలేదంటూ మూడు గంటల కరెంటు చాలు అంటున్న తెలివితో మాట్లాడుతున్నారా లేదా మీరే ఆలోచించాలనీ హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తిట్టడంలో పోటీ పడితే సీఎం కేసీఆర్ పుట్లవడ్లు పండించడంలో పోటీ పడుతున్నారనీ ముఖ్యమంత్రి కృషివల్లే ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థాయిలో తెలంగాణ ఉందన్నారు. ఆసరా, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు అమలు పరిచి అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి అని, రైతు అర్థాంతరంగా చనిపోతే రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేసి రైతు కుటుంబానికి పెద్దన్నలా నిలుస్తున్నారనీ కొనియాడారు.



# కార్యకర్తల అభిప్రాయం మేరకే నకిరేకల్ అభ్యర్థి ఎంపిక

- బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలా?
- లింగయ్య, వీరేశం నియోజవర్గాన్ని ఆగం చేశారు
- ఈ నెల 28న మరోసారి చర్చించి నిర్ణయం
- నకిరేకల్ నాకు రెండో కన్ను.. నేను చెప్పిన వారికే టికెట్
- కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :**

నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ రాజకీయం ఆసక్తిగా మారుతోంది. బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ లో చేరుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ , ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నకిరేకల్ కాంగ్రెస్ కార్యకర్తలతో భేటీ కావడం ఆసక్తి రేపుతోంది. శనివారం వెంకట్‌రెడ్డి నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెళ్లెంల గ్రామంలోని తన ఫామ్ హౌజ్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఆ టికెట్ పై ఆశలు పెట్టుకున్న వారు ఎంపీ కోమటిరెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఎవరూ నమ్మొద్దని సూచించారు. ఇప్పటి వరకు నకిరేకల్ లో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. సొంత ఆస్తులు కూడబెట్టుకోవడానికే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేంత వరకు తన పూర్తి సమయం ఇక్కడే కేటాయిస్తానన్నారు. గత ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్యను రెండు సార్లు గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీని నట్టేటా ముంచి బీఆర్ఎస్‌లో చేరారని విమర్శించారు. పైగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేయించాడన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరిన అని చెప్పి పెద్ద ఫామ్ హౌస్ , భూకబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. నకిరేకల్ నియోజకవర్గం తనకు రెండో కన్ను లాంటిదని అభివృద్ధి కోసం పార్టీ మారీనా అనేటోడు రూ. 300 కోట్లు తెచ్చి బ్రాహ్మణ వెళ్లెంల ప్రాజెక్టు పూర్తి చెయ్యలేక పోయాడని విమర్శించారు.

నిన్నమొన్నటి వరకు బీఆర్ఎస్ టికెట్ కోసం ఎదురు చూసిన ఎమ్మెల్యే వేముల వీరేశం నేడు పార్టీ మారుదామని ఎదురు చూస్తున్నాడన్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలా అంటూ ప్రశ్నించారు. ఇక్కడ సరైన అభ్యర్థిని నిలబెడదామని, తాను ఎవరి పేరు ప్రతిపాదిస్తే నకిరేకల్ లో వారికే టికెట్ వస్తుందని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నిన్నటి వరకు టికెట్ వస్తుందని చెప్పుకుంటూ వీరేశం తిరిగారు టికెట్ రాదని తెలిస్తే కేసీఆర్ ఫోటో పక్కన పడేసి కాంగ్రెస్ అంటున్నాడు.. చంద్రబాబు గతంలో ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో మహిళలను ప్రలోభాలకు గురిచేశాడు. అయినా జగన్ మోహన్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఇక్కడ కూడా అవుటర్ లీజు, వైన్ షాపుల్లో వచ్చిన డబ్బుల్ని ఎన్నికల కోసం వాడుతున్నారు. అయినా ప్రజలు నమ్మరు. కాంగ్రెస్సే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి'అని వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆగస్టు 28న సోమవారం నిర్వహించే సమావేశంలో కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ అభ్యర్థిని సెలక్ట్ చేస్తుందని కోమటిరెడ్డి ప్రకటించారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..!

## అధికార పార్టీని ఓడించేందుకు 'హస్తం'పార్టీ వ్యూహాలు

## కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్న ఝాన్సీరెడ్డి

## గ్రామ గ్రామాన సుడిగాలి పర్యటనలు, సమావేశాలు

## ప్రజల కోసం 70 ఎకరాలిచ్చిన.. కనీసం 7 ఎకరాలు ఇవ్వగలవా?

## 9 ఏండ్లలో అభివృద్ధి ఇదేనా? అంటూ ఎర్రబెల్లిపై ఫైర్

## ఝాన్సీ రెడ్డి రాకతో నియోజకవర్గ క్యాడర్‌లో కొత్త జోష్

**విశాల భారతి, తొర్రూరు :**

రాజకీయాల్లో ఓటమి ఎరుగని నేతగా పేరు తెచ్చుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఈ సారి ఓటమి రుచి చూపించేందుకు కాంగ్రెస్ పార్టీ భారీ కసరత్తే చేస్తోంది. ఆయనను ఎలాగైనా ఓడించేందుకు స్థానికురాలు, ఎంతో పేరున్న ఎన్ ఆర్ ఐ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని బరిలోకి పేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఝాన్సీ రెడ్డి నియోజకవర్గం అంతటా కాలికి బలపం కట్టుకుని కలియతిరుగుతున్నారు. ప్రతి గ్రామంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. 9 ఏండ్ల పాలనలో పాలకుర్తిలో అభివృద్ధి ఎక్కడ చేశారంటూ ఎర్రబెల్లిని ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో స్కిల్ సెంటర్ పెట్టేందుకు తాను 70 ఎకరాల సొంత భూమి ఇచ్చానని, ప్రజల సొమ్ముతో వేల కోట్లు సంపాదించిన దయాకర్‌రావుకు ఆ భూమి పక్కనే ఉన్న 200 ఎకరాలు ఉందని, అందులో 7 ఎకరాలు ఇవ్వగలడా? అని ఝాన్సీ రెడ్డి సవాల్ విసిరారు. నియోజకవర్గ క్యాడర్‌లో కొత్త జోష్ వస్తోంది. కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**లోకల్, నాన్ లోకల్ తెరపైకి..**

ఈ ఎన్నికల్లో ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గంలో లోకల్, నాన్‌లోకల్ అంశం తెరపైకి వస్తోంది. రెడ్డి సామాజిక వర్గం కూడా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. దానికి తోడు మంత్రి దయాకర్ రావు మరోసారి ఎన్నికల బరిలో దిగుతుండడం, ప్రభుత్వంపై కూడా సహజంగా వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది.



**ఎర్రబెల్లికి సాయం చేసిన ఎన్ఆర్ఐగా గుర్తింపు..**

మంత్రి దయాకర్‌రావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీయే లేదని భావిస్తూ వచ్చారు. కానీ అనూహ్యంగా ఝాన్సీ రెడ్డి తెరపైకి రావడంతో ఆయన ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కుటుంబంతో ఎర్రబెల్లికి పాత పరిచయాలు కూడా ఉన్నాయి. ఝాన్సీరెడ్డి సహాయ, సహకారం మంత్రి గతంలో తీసుకున్నట్లు నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇదే మంత్రిని కలవరపెడుతోందని ఆయన సన్నిహితవర్గాలు చెప్తుండడం గమనార్హం.

**పేదలకు 70 ఎకరాలు ఇచ్చాను.. ఎర్రబెల్లి 7 ఎకరాలు ఇవ్వగలరా?**

యువతీ యువకుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం కోసం స్కిల్ డెవలప్మెంట్ భవన నిర్మాణాన్ని తన సొంత డబ్బులతో నిర్మిస్తానని, పర్వతగిరిలో తన సొంత భూమి 70 ఎకరాలలో అనాధ పిల్లలకు , వయోవృద్ధులకు ఆశ్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు తన సొంత గ్రామంలో కనీసం ఏడు ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తారా? అంటూ సవాల్ విసిరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే మంత్రి భయపడుతున్నారని, ఓటమి భయంతోనే నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కొనుగోలు చేస్తున్నాడని ఆరోపించారు. తనను నియోజకవర్గం ప్రజలు తోడబుట్టిన బిడ్డగా చూసుకుంటున్నారు. ఒక్క అవకాశం ఇస్తే కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గాన్ని తెలంగాణకు రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానన్నారు. తొర్రూరు మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీసీసీ మెంబర్ల లక్ష్మీనారాయణ నాయక్ ,మాజీ పీసీసీ మెంబర్ నిరంజన్ రెడ్డి ,టౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్ రెడ్డి ,కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,యువజన కాంగ్రెస్, మహిళ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

**కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..**

వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేద్దామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి క్యాడర్‌కు పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు గత తొమ్మిదేండ్లుగా ఎర్రబెల్లి దయాకర్ రావు పరిపాలనలో తీవ్ర నిరాశ నిస్పృహలతో గడుపుతున్నారని వాపోయారు. ఇది ఎంతో బాధాకరమన్నారు. దయాకర్‌రావు నియోజకవర్గం అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దోచుకుంటూ కోట్ల రూపాయలు వెనకేసుకున్నాడన్నారు. నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన ఘోరంగా విఫలమయ్యారన్నారు. చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఏటా ఎన్నారైల వద్దకు వెళ్లి ఫండ్స్ తీసుకొచ్చి వాటిని తన సొంత డబ్బుగా చెబుతూ గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. తాను ఆయనకు 3 సార్లు కోట్ల రూపాయలు ఇచ్చానన్నారు. ఆ పైసలతో గులాబి చీరలు, కుట్టుమిషన్లు పంచుతున్నారని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తే వంద చీరలు, పది కుట్టు మిషన్లు కొనుక్కోవచ్చని ఝాన్సీ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగాన్ని పెంచి పోషించిందన్నారు. తాను రాజకీయాలకు రాక ముందు నుంచే నియోజకవర్గ ప్రజలకి సామాజిక, ఆరోగ్య, విద్యారంగాలలో తన వంతు బాధ్యతగా సేవ చేస్తున్నానన్నారు. ప్రజల కష్టాలను చూసి తన లక్జరీ లైఫ్‌ను త్యాగం చేసి రాజకీయాల్లోకి వచ్చానన్నారు.



# జనగామపై వీడని పీటముడి!!

## తమకే వస్తుందన్న ధీమాలో నేతలు

## అవినీతి ఆరోపణల నేపథ్యంలో సిట్టింగ్ కు మొండిచెయ్యి

## ఓవరాక్షన్, చిల్లర మాటలతో 'పల్లా'కు ఛాన్స్ గల్లంతు!

## 'పోచంపల్లి'కి సీటు ఇవ్వాలని పార్టీ క్యాడర్ డిమాండ్

## వివాదరహితుడిగా పేరుండడంతో సీటు దక్కే అవకాశం

## కేటీఆర్ సపోర్ట్ ఉండడంతో ముమ్మర ప్రయత్నాలు

## సోషల్ మీడియాలో వైరల్‌గా 'పోచంపల్లి'ఆడియో క్లిప్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేదానిపై పీటముడి ఇంకా వీడలేదు. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ విషయమే హాట్ టాపిక్‌గా మారింది. ఆశావహులు అనుచర వర్గాలు తమకు నేతకే టికెట్ వస్తుందంటూ ఎవరికి వారుగా ధీమాతో ఉన్నారు. కాగా, నేతల అనుచర వర్గాలు సోషల్ మీడియాలో స్పీడ్ పెంచారు. తమ నేతలకు అనుకూలంగా పోస్టులతో హోరెత్తిస్తున్నారు. ఎవరికి వారు సొంత పార్టీలోనే ఇతర ఆశావహులు ఎత్తుగడలను తెలుసుకునే ప్రయత్నంలో నిమగ్నం అయి ఉన్నారు.

**టికెట్ రేసులో ముగ్గురు**

జనగామ టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో పాటు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రధానంగా టికెట్ రేసులో ఉన్నారు. వీరిలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో గులాబీ బాస్ ఈయనను దూరంగా పెట్టినట్లు సుస్పష్టం. ఇక పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దాదాపు సీటు వచ్చిందని అనుకుంటున్న సమయంలో ఆయన ఒంటెత్తు పోకడలు పార్టీ శ్రేణులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ లీడర్లను కుక్కలుగా పోల్చడంతో ఆయనపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల తరఫున లాబీయింగ్ చేయడం విమర్శలకు దారితీస్తోంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పట్ల స్థానికులకు, బీసీలకు, యువకులలో మంచి పేరున్నది. ఆయనకు టికెట్ డిమాండ్‌తో పార్టీ శ్రేణులు ముందుకెళ్తున్నారు. నియోజకవర్గంలో ఆయనకు సానుకూల పరిస్థితులు ఉన్నాయని, సౌమ్యుడిగా పేరున్నందునా ఆయనకు టికెట్ ఇస్తే రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం సులువవుతుందనే అంచనాలు ఉన్నాయి.

**పల్లాకు వ్యతిరేకంగా నిరసన**

జనగామ టికెట్ విషయంలో మొన్నటి వరకు సైలెంట్‌గా ఉన్న వారంతా టికెట్ విషయంలో ఢీ అంటే ఢీ అన్నట్లుగా రెడీ అయ్యారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా, పోచంపల్లి మధ్యే తీవ్రంగా పోటీ నెలకొంది. తనకు టికెట్ రాకుండా అడ్డుకుంటున్నారంటూ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బహిరంగంగానే ఫైర్ అవుతున్నారు. జనగామ టికెట్ విషయంలో ఆయన గట్టి పట్టుమీద ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టికెట్ ను వదులుకోవద్దన్న భావనలో ఎమ్మెల్సీ పోచంపల్లి అనుచరులు ఉన్నారు. నియోజకవర్గ టికెట్‌ను ఆశిస్తున్న ఆయనకు కేటీఆర్ మద్దతు ఉండటంతో ముమ్మర ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పల్లాకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ రెండు వర్గాలు సిద్ధమవుతున్నాయి. ఓ దశలో ముత్తిరెడ్డికి ఇవ్వని పక్షంలో టికెట్‌ను పోచంపల్లికే ఇవ్వాలంటూ ఎమ్మెల్యే అనుచర వర్గం డిమాండ్ చేసింది. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డికే టికెట్ ఖాయమని అందరూ అనుకున్నారు. కానీ ఇటీవల ఆయన నోటిదురుసు ఓవరాక్షన్‌తో వచ్చిన వివాదాలతో వేగంగా సమీకరణలు మారిపోయాయి.

**స్పీడు పెంచిన 'పోచంపల్లి'**

కాగా.. గత ఏడాది కాలంగా టికెట్‌ను ఆశిస్తున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సైతం స్పీడ్ పెంచారు. నెల రోజుల కింద కొంత వెనక్కి తగ్గగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేరు తెరమీదకు రావడంతో ఆయన అలర్ట్ అయ్యారు. ఇటీవల నియోజకవర్గంలోని కొమురవెళ్లి మల్లికార్జున స్వామిని తన అనుచరులతో కలిసి దర్శించుకొని తన బలం చూపించే ప్రయత్నం చేశారు. సీఎం కేసీఆర్.. మంత్రి కేటీఆర్ అడుగు జాడల్లో.. వారితో రెండున్నర దశాబ్దాలుగా ఉన్న అనుబంధంతో విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నా అని 'పోచంపల్లి' ఆడియో ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం నడుస్తున్న రాజకీయ పరిస్థితులను చూసి బాధేయడంతోనే ఇలా మీ ముందుకు రావడం జరిగిందని తన ఆడియోలో పేర్కొన్నారు. అంతరాత్మ నిర్దేశించిన ప్రకారం ఎవరైనా తనకు సపోర్టు చేయవచ్చని ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. దీంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ సీటు పోచంపల్లికే ఇవ్వాలన్న డిమాండ్లు క్రమంగా పెరుగుతున్నాయి.





# చెట్లు నాటుదాం పర్యావణాన్ని పరిరక్షిద్దాం

- **నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**
- **చిట్యాలలో మొక్కలు నాటిన జెడ్పీ సీఈవో, ఎంపీపీ**
- **ఘనంగా కోటి వృక్షార్చన కార్యక్రమాలు**

**చిట్యాల, విశాల భారతి :** చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా నార్కట్ పల్లి మండలం కొండపాక గూడెం గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుత మైనదని ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, వివిధ హోదాలలో ఉన్న నాయకులు,ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిధిలో..**

తెలంగాణ కోటి మొక్కల హరం కార్యక్రమాన్ని గుండ్రాంపల్లి జెబి వెంచర్ లో గ్రామ పంచాయతీకి చెందిన 10శాతం భూమిలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జెడ్పీ సీఈవో మాట్లాడుతూ ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి హరిత తెలంగాణ ను సృష్టించాలని పిలుపునిచ్చారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకరి దనమ్మా యాదగిరి, ఎంపీడీవో లాజర్, ఎంపీఓ పద్మ, ఏపీ ఓ శ్రీలత, సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, ఎంపిటిసి పద్మ కుమారస్వామి, వార్డు సభ్యులు వివిధ హోదాలో ఉన్న నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## చిన్నతనం నుంచే శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి

**జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్**

**మునగాల, విశాల భారతి :** విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞా హై స్కూల్ చంద్రయాన్ 3 విజయోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయలు, మంత్రాలు ఉండవని గారడి వారి చేసే మ్యాజిక్కులను మరియు బాబాలు చేసే ట్రిక్కులని కూడా సైన్స్ ప్రయోగంలోనే బాగాలేనని వాటిని ప్రయోగాలుగానే భావించాలని మహిమలు కావాని ఆయన పేర్కొన్నారు. చంద్రయాన్ 3 భారతీయ శాస్త్రజ్ఞుల ప్రతిభ పాటవాలేనని ఈ సందర్భంగా మన భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిన వారికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఇంద్రజాల అధ్యాపకులు చంద్రయ్య మాట్లాడుతూ ఎవరైతే పరిశీలిస్తారో వారే పరిశోధకులు అవుతారని, రాబోయే కాలంలో కాబోయే శాస్త్రజ్ఞులు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి, పాఠశాల



చైర్మన్ పుష్పలత, ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైదులు ఆంజనేయులు, జనార్ధన్ బద్రి , జ్యోతి అశ్విని తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా బొడ్రాయి పండుగ

**భువనగిరి టౌన్ , విశాల భారతి:** భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం (నూతనంగా నిర్మించబడ్డ హుస్నాబాద్) గ్రామం లో నూతన బొడ్రాయి మరియు హనుమాన్ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి హాజరయ్యారు.గ్రామ సర్పంచ్ పిన్నెం లత రాజు,ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, జడ్పిటిసి బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, కంచి మల్లయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ర్యకల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రావుల నందు మాజీ ఎంపిటిసి జిన్న మల్లేష్, మాజీ పాల సంఘం చైర్మన్ జిన్నా నరసింహ పాల్గొన్నారు



## తాజ్ పూర్ లో బీఆర్ఎస్‌లో చేరికలు

**భువనగిరి టౌన్,విశాల భారతి :** భువనగిరి మండలానికి చెందిన తాజ్పూర్ గ్రామస్థులు బి.అర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ సర్పంచ్ బొమ్మారపు సురేష్ గారి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి ఈరోజు ఎమ్మెల్యే గారి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో బి.అర్.ఎస పార్టీ లో చేరడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, కేశవపట్నం రమేష్, సామల వెంకటేష్, పల్లేపాటి రవికుమార్, తదితర గ్రామ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

**మేడ్చల్ ,విశాలభారతి:** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో గల స్పోర్ట్స్ స్కూల్లో మున్సిపల్ కమిషనర్, చైర్మన్ ఆధ్వర్యంలో సిబ్బంది మరియు విద్యార్థులు అందరూ కలిసి 1500 మొక్కలు నాటారు. అనంతరం చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని చెప్పారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ , మేనేజర్ శ్రావణ్ ,వైస్ చైర్మన్ పన్నాల వీరారెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ శ్రీధర్ రెడ్డి ,కౌన్సిలర్ పాండు, భాను, గణేష్, ,సత్యనారాయణ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

**వాజేడు, విశాల భారతి :** ఆశ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వాజేడు మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వినతిపత్రం ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశాల కు నెల వారి వేతనం పిక్షుడుగా 18000 ఇవ్వాలని.. స్కెమ్ వర్కర్లకు కనీసవేతనం ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుంట శ్రమ దోపిడీ చేస్తున్నారని,పరితోషం లేని అదనపు పనులు చేయించటం సరైంది కాదని.. తెలంగాణ ప్రభుత్వం గొప్పగా చెప్పే కంటి వెలుగులో పనిచేసిన ఆశలకు ఇప్పటి వరకు పెండింగ్ వేతనాలు ఇవ్వలేదని, హెల్త్ లో పనిచేసే ఆశలకు ప్రసూతి సెలవులు ఇవ్వకుంట నిర్లక్ష్యం గా వ్యవహారిస్తుందని వారు మాట్లాడుతూ అన్నారు... ఈ కార్యక్రమం లో యూనియన్ మండల కార్యదర్శి... నల్లేబోయిన దేవి.. అల్లి జ్యోతి.. సరిత,సత్యవతి, నాగమణి, తదితరలు పాల్గొన్నారు



## ప్రతి ఓటరు తన పేరును పరిశీలించుకోవాలి

**మణుగూరు, విశాల భారతి :** శనివారం మణుగూరు టౌన్ బాపనకుంట నందు 128 మరియు 129 బూత్ ల కోఆర్డినేటర్ సమన్వయకర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ సమక్షంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
బాపనకుంట స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించిన నూతన ఓటర్ల నమోదు మరియు మార్పులు చేర్పులకు సంబంధించి స్థానికంగా ఉన్నటువంటి యువతీ యువకులు మరియు పెద్దలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తన పేరును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. ఓటర్ కార్డు లేని వాళ్ళు తప్పనిసరిగా ఓటు కార్డుకి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు కానీ మార్పులు చేర్పులు ఉంటే అధికారులను సంప్రదించి నిర్దేశిత పారాలలో దరఖాస్తు చేయాలని చెప్పారు. సలహాలు సూచనలు కొరకు బూతు స్థాయి అధికారులను అడిగి తెలుసుకోవాలని వారు తెలిపారు. 01.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 128వ బూత్ ఇంచార్జ్ దామెర కుమారస్వామి,మహిళా నాయకులు పూనెం సరోజ,కోరి శ్యామల,స్థానిక నాయకులు వూట్ల రవీందర్,మిడిదొడ్డి రాజారాం,జల్లారపు రవికుమార్,జల్లారపు సతీష్, దేవల్ల దుర్గాప్రసాద్ మరియు ఓటర్ నమోదు సిబ్బంది,రేగా సోషల్ మీడియా ప్రతినిధులు తోటమల్ల శివశంకర్, మరియు తాళ్లపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీకి బూత్ లెవల్ కార్యకర్తలే కీలకం

- **సూర్యాపేట సెంట్రల్ పార్టీ ఇన్‌చార్జి అశోక్ బాబు**

**సూర్యాపేట , విశాల భారతి :** బీజేపీ సూర్యాపేట పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట నియోజకవర్గ సెంట్రల్ పార్టీ ఇన్చార్జి, పాండిచ్చేరి బిజెపి ఎమ్మెల్యే అర్ కే అశోక్ బాబు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,గ్రామాలలో రైతు వేదికలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం తామే నిర్మాణాలు చేపట్టామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కేసిఆర్ పరిపాలనలో రాష్ట్రం రైతుల ఆత్మహత్యల్లో, అత్యాచారాలలో, హత్యల్లో మొదటి స్థానానికి వచ్చిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని లక్షల ఇళ్లయిన మంజూరు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారని ఇప్పటివరకు ప్రకటించిన ఇండ్లకు లబ్ధిదారుల జాబితానే ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది అన్నారు. భా జ పా కి బూత్ స్థాయి కార్యకర్తలే కీలకం అని భా జ పా లో బూత్ స్థాయి కార్యకర్త లేకుండా ఏ పని జరగదని,ప్రతి కార్యకర్తతో జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతారు అన్నారు. అందరు కలిసి సమిష్టిగా పనిచేసి, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సూర్యాపేటలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు, సుదర్శన్, నరసింహ, కిషన్, శివ పాల్గొన్నారు.



## కొత్త దంపతులను ఆశీర్వదించిన దేవేందర్‌నాయక్

**దేవరకొండ , విశాల భారతి:** దేవరకొండ మండలం మడమడక గ్రామంలో జరిగిన ఎటేల్లి లింగయ్య కుమారుడు కృష్ణ యాదవ్, లక్ష్మీ ప్రసన్న ల వివాహానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాను యాదవ్ లతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి ఆంజనేయులు, నోముల శ్రీనయ్య, కావటి చంద్రయ్య, కావటి రాములు తదితరులు పాల్గొన్నారు.




## ట్రైబల్ కహాల్లో అన్నదాన కార్యక్రమం

**భద్రాచలం, విశాల భారతి :** భారతరత్న మదర్ తెరిసా 114వ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని కహాల్ ట్రైబల్ బాలల ఆశ్రమం నందు అన్నదానము మరియు 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ మదర్ తెరిసా ఏ స్వార్థం లేకుండా ప్రజల యొక్క ఆరోగ్యం కాపాడిన మంచి మనిషి అని కష్టసుఖాల్లో తన పాత్ర గొప్పదని అటువంటి మంచి మనసు సేవా దృక్పథం అందరికీ ఉండాలని సాటి మనిషిని ప్రేమించాలని ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణం అందరిలో కలగాలని ఆయన అన్నారు. అటువంటి మానవతావాది సేవా గుణం ఉన్న కరుణ గలిగిన మానవ త్వానికే మచ్చు తునకైనా మదర్ తెరిసా వంటి వారు మనకి ఆదర్శమని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు బోనాల సూర్యనారాయణ బిల్లీ పెల్లి రంగారెడ్డి ఉమా శంకర్ నాయుడు దాట్ల శ్రీనివాసరాజు పంజా సునీల్ కాంత్ కోణాల జయరాజు పి రవి కుమార్ నరసింహ చారి రామలింగేశ్వరరావు సంస్థ నిర్వాహకులు వేను పాల్గొన్నారు.

## రామన్నపేటలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

**రామన్నపేట, విశాల భారతి :** రామన్నపేట పట్టణానికి చెందిన పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రహీమ్ తండ్రి షేక్ జాన్ మృతి చెందగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పాము కాటుకు గురై రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదినం& తేజ టీవీ రిపోర్టర్ కొండ మల్లేశం ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని రూ. 25,000 ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి కో ఆప్షన్ నెంబర్ ఎండి అమీర్ నాయకులు బందెల రాములు బద్దుల రమేష్ యఎండి ఇనాయత్ రామిని రమేష్ ఎండి నాజర్ తదితరులు ఉన్నారు.





## రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మోతె, విశాల భారతి :** శనివారం మోతె మండల పరిధిలోని తుమ్మ గూడెం సబ్ సెంటర్ నేరడ వాయి గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అందులో జరం ఉన్నవాళ్ళకు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా వ్యాధులు రాకుండా అందరూ వారి ఇంటిలోని టైర్లు కొబ్బరిబోండాలను లేకుండా చూసుకోవాలని నీటి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరినారు అదేవిధంగా ఊర్లోని పరిసరాలను అందరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సైదులు పంచాయతీరాజ్ సెక్రెటరీ పూర్ణచంద్రరావు ఆశాలు సునీత సుజనా యమునా గీత పాల్గొన్నారు ఏఎన్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి

vishalabharathi
Telugu Daily

ఆదివారం, 27 ఆగస్టు 2023 | హైదరాబాద్



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, విశాల భారతి :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణంలోని కట్టకొమ్ముగూడెం బైపాస్ వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించించిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని అన్నారు . తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందని ఆయన అన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలియరు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, అటవీ, వివిధ శాఖల అధికారులు, మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు గోస బీజేపీ భరోసా సభను సక్సెస్ చేయాలి



**పాలేరు, విశాల భారతి :** ఆదివారం ఖమ్మం నగరంలో రైతు గోస బీజేపీ భరోసా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల నాయకులు యలగందుల వీరభద్రం కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలలో రైతు వేదికలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తామే నిర్మాణాలు చేపట్టామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తకెళ్ళపల్లి నరేందర్ రావు, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, యువ మోర్చా మండల అధ్యక్షులు గంట్ల లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బోడ వెంకట్ రామ్ పాల్గొన్నారు.



# 'స్వీప్' కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలి

**అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశం**

**మహబూబాబాద్, విశాల భారతి :** స్వీప్ కార్యక్రమాలు ఓటు హక్కు విశిష్టతను తెలిపేలా ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటుహక్కుపై అవగాహన పొందేందుకు , అధికంగా యువత ఓటు నమోదుకు చేపట్ట వలసిన స్వీప్ కార్యక్రమాలపై ఎన్నికల విభాగపు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హై స్కూల్స్, జూనియర్ కళాశాలలను ప్రధానంగా తీసుకోవాలని, లిటరసీ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఆసక్తి కనబరిచిన వారిని గుర్తించి ఆర్గనైజర్స్ గా నియమించుకోవాలన్నారు. విస్తృతంగాసమావేశాలు ఏర్పాటు చేసి డిబేట్ క్యాంపటిషన్స్, వ్యాస రచన వంటి పోటీలు నిర్వహించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే సమావేశాలకు బ్రాండ్ అంబాసిడర్ లను ఆహ్వానిస్తున్నందున సుమారు వెయ్యి మంది పైగా హాజరు అయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వీడియో, ఫోటోలు తీయించి డాక్యుమెంటరీ చేయించి ప్రచారానికి వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ (ఈ.ఆర్.ఓ.)లు స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, తహసీల్దార్ (ఏ. ఈ.ఆర్.ఓ) లు పాల్గొన్నారు.



# ఉద్దేర హామీలతో మోసం

**- బసవ కళ్యాణ్ ఎమ్మెల్యే శరణు సలగర**

**నారాయణఖేడ్,విశాలభారతి:** రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందని, ఆచరణ సాధ్యం కానీ ఉచిత హామీలిచ్చి సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తుందని కర్ణాటక రాష్ట్రం బసవ కళ్యాణ్ ఎమ్మెల్యే శరణు సలగర అన్నారు. శనివారం ప్రవాస్ యోజనలో భాగంగా ఖేడ్ లోరాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప, జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి తో కలిసి విస్తృతంగా పర్యటించారు. సంపర్క్ సే సమర్థన్ లో భాగంగా నారాయణఖేడ్ లో ప్రముఖులు డా.రాజేశ్వర శర్మ, డా.వెంకటేశం, కాశీనాథ్ పటేల్ కు మోడీ గారి 9ఏళ్ల పాలనలో సంబంధించిన మేగజీన్ ఇచ్చారు. బిజెపి సీనియర్ నాయకులు కిష్టయ్య మాస్టర్ ఇంట్లో భోజనం చేశారు. కొండాపూర్ హనుమాన్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, సంగ్రామ్ మహారాజ్ ఆశీస్సులు పొందారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ అంటే భ్రష్ట చార్ రాష్ట్రీయ సమితిల తయారైందని అయన విమర్శించారు. కేసీఆర్ దేశంలోనే అత్యంత అవినీతికి పాల్పడిందని శరణు సలగరా విమర్శించారు. ఓటమి భయంతోనే సిట్టింగ్ లకు టిక్కెట్లు ప్రకటించారని అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ప్రజలు రాష్ట్రంలో కాషాయ జెండా ఎగుర వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సంగప్ప అన్నారు. బీఆరేస్ ఎమ్మెల్యేలు పేద ప్రజల రక్తం తగుతున్నారని జిల్లా పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఖేడ్ లో బీజేపీ పార్టీ గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ డా.రవి గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, మారుతి రెడ్డి, సంజీవ్ పాటిల్, నగేష్ యాదవ్, సుధాకర్, పట్నం మాణిక్, రాజా గౌడ్, సతీష్, వేంకట్ రెడ్డి, వినయ్, అరుణ్, శివాజీ పాటిల్, బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళిత డిక్లరేషన్‌కు బయలు దేరిన కాంగ్రెస్ నేతలు




**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** చేవెళ్లలో నిర్వహిస్తున్న దళిత గిరిజన డిక్లరేషన్ చేవెళ్ల ప్రజా గర్జన సభకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఎస్సి విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ముందుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీగా చేవెళ్ల కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ ,పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు పాల్గొని ర్యాలీ ని ప్రారంభించి మాట్లాడుతూ చేవెళ్లలో నిర్వహిస్తున్న దళిత గిరిజన డిక్లరేషన్ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమానాశ్రయం నుండి ఘన స్వాధం పలికి చేవెళ్ల సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ పులిగిళ్ళ బాలయ్య, కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, పడిగల రేణుక ప్రదీప్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,మంగ ప్రవీణ్, డీఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# వాత్సల్య కాలేజీ లో జోష్‌గా గెట్ టు గెదర్

**భువనగిరి టౌన్, విశాల భారతి :** శనివారం రోజున అనంతరం గ్రామం లో వాసల్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు గెట్ టుగెదర్ ప్రోగ్రామ్ ఎంతో వేడుకగా చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ గారు కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సురేష్ పాల్గొని మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని ప్రతి అంశంలో విషయ పరిజ్ఞానం అవసరమని అన్నారు. మదర్ తెరిస్సా ఏదైనా ప్రేమతో చేసి చూడండి అది మీ జీవితాన్ని సంతోషపరుస్తుంది అని అనిన మదర్ థెరిసా మనందరి జీవితాలకు మార్గదర్శిగా నిలిచింది అని అన్నారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ విద్య ఎంతో ప్రాముఖ్యమైనదని కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి పై శ్రద్ధ వహించి వారి భవిష్యత్తుకు పునాదులు వేస్తామని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట సురేష్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలోనే కాకుండా రీసెర్చ్ అంశాల్లో కూడా ముందుండాలని ప్రతి ఒక్కరు ఇండస్ట్రీస్ నెలకొల్పే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సురేష్ గారు, వాత్సల్య ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ శీలం శరత్ చంద్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేందర్, నాగేశ్వరరావు, నరేందర్, వెంకటేష్, కరుణాకర్, సాయి, రంగ, కప్పల సౌజన్య, బల్ల భవాని, లైబ్రేరియన్ ఉమా విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# మణిపూర్ దాడులకు బీజేపీ బాధ్యత వహించాలి

**వాజేడు, విశాల భారతి:** మాణిపూర్ లో మహిళాలపై జరుగుతున్న దాడులకు బిజెపి బాధ్యత వహించాలని, దాడులను అరికట్టటంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని ఐద్వ జిల్లా అధ్యక్షురాలు బచ్చల సౌమ్య మాట్లాడుతూ అన్నారు. ఐద్వా అధ్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వినతిపత్రం తహసీల్దార్ కి ఇవ్వటం జరిగింది.. అనంతరం సౌమ్య మాట్లాడుతూ రోజు రోజు కి మహిళల పై అత్యాచారాలు దాడులు పెరుగుతున్నాయని అరికట్టటం లో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం.. రాష్ట్ర ల లోని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, మాణిపూర్ లో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోక ముందే గుజరాత్, మొన్న రక్షించాల్సిన పోలీస్ లే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గిరిజన మహిళపై లాకప్ లో పెట్టి చిత్రహింసలు పెట్టారన మహిళలకు రక్షణ కరువైందని వారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమం లో ఐద్వా నాయకురాలు పెదం రమాదేవి, పాయం కుమారి, దుబ్బా లలిత, గొంది సీత, కారం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సలెంటెట్ విద్యార్థుల సేవా దృక్పథం

**మణుగూరు , విశాల భారతి :** మానవసేవే మాధవసేవ అనే సూక్తిని అనుసరించి మణుగూరు పట్టణంలోని ఎక్స్లెంట్ విద్యార్థులు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. మదర్ తెరిస్సా జయంతి సందర్భంగా శనివారం నాడు విద్యార్థులు పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని, అనాధ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 300 మంది రోగులకు పండ్లు బ్రెడ్లను అందించారు. అన్నార్థులకు చెద్దర్లు దుప్పట్లు పండ్లు అందించారు ఎక్స్లెంట్ విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మదర్ తెరిసాది భారతదేశం కాకపోయినా, మన దేశంలోనే అనాధలకు రోగులకు సేవ చేయడానికి తన జీవితం అంకితం చేసిన గొప్ప మానవతా మూర్తి అని అన్నారు ఆమె సేవ మనకు ఆదర్శప్రాయం అని వారు కొనియాడారు విద్యార్థి దశ నుండే పిల్లలు సేవాభావాన్ని అలవర్చుకోవాలని వారు తెలిపారు విద్యార్థులు తమ దాచుకున్న డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు పిల్లల్లోని సేవ గుణాన్ని పెంపొందింపజేసే ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకోబ్ షరీఫ్, ఎస్ఐ రాజేష్, డాక్టర్ ఆనంద్, మరియు వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'మనసున్న నేత మా సైదన్న' పాట ఆవిష్కరణ

**గరిడేపల్లి, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సాధారణ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా హుజూరునగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోరుతూ బీఆర్ఎస్ గరిడేపల్లి మండల ఆధికార ప్రతినిధి రామ్ సైదులు రాసిన మనసున్న నేత మా సైదన్న పాటను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హుజూరునగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో హుజూరునగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నలుమూలల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక గరిడేపల్లి మండలం పోరాటల పురిటిగడ్డ పొనుగోడు గ్రామంలో పేదరిక కుటుంబంలో జన్మించిన రాం సైదులు ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, హుజూరునగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్ పాల్గొన్నారు.

# పండుగలా కోటి వృక్షార్చన



**మునగాల, విశాల భారతి :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా శనివారం మునగాల, బరాఖాత్ గూడెం గ్రామాల ఆవరణలో కోటి వృక్షార్చన కార్యక్రమానికి యలక బిందునరేందర్, జడ్పీ సీఈఓ సురేష్‌శ్రీకారం చుట్టారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిదులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యంపీపీ ఎలక బిందు, జడ్పీ సీఈఓ సురేష్ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనది అని కొనియాడారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్న అన్నారు. సకాలంలో వర్షాలు పడుతుండటంతో ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారన్నారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు పాటు పడాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సర్పంచులు చింతకాయల ఉపేందర్, కొప్పుల వీరమ్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలి

**కోదాడ , విశాల భారతి :** విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోదాడ పట్టణ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కన్న కలలను నెరవేర్చాలన్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్ రావు, తీగల కరుణాకర్, గ్రంథాలయ చైర్మన్ రహీం, పోటు రంగారావు, తిరుమలగిరి రాధాకృష్ణ, శ్రీనివాసరెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం వడాయిగూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. జీవరాశి మనుగడకు మొక్కలు దొహదపడుతాయని చెప్పారు. అనంతరం ప్రభుత్వం వికలాంగులకు పెంచిన పెన్షన్ సర్టిఫికేట్‌లను సర్పంచ్ , పాలకవర్గం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి గూడెం ఎంపిటీసి రాంపల్లి క్రిష్ణ గౌడ్, ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్, టియుడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని, వడాయిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్, పాలకవర్గం సభ్యులు కళ్లెం క్రిష్ణ గౌడ్ బబ్బూరి సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ పెద్దల సమావేశంలో గ్రామంలో బోనాల పండుగ నిర్వహణ తేదీలను నిర్ణయించారు. వచ్చే నెల 2న, గౌడ కులస్తులు శ్రీ కాటమయ్య గుడికి బోనాలు , 3వ, తేదీన గౌడ కులస్తులు, వంశరాజ్ కులస్తులు అలగే ఎస్సీ కులస్తులు ఆయ కులాల గ్రామ దేవతలకు బోనాలు సమర్పించాలని నిర్ణయించారు.



# మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో పోలీసుల తనిఖీలు

**వాజేడు, విశాల భారతి:** అసాంఘిక శక్తులకు ఆశ్రయము ఇవ్వద్దని వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు శనివారం సాయంత్రం సమయంలో వాజేడు మండల పరిధిలోని బిజినేపల్లి గ్రామంలో కార్డన్ చర్చ్ నిర్వహించారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ఎవరికైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు ఇలా మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో ముమ్మరంగా పోలీసులు గత కొద్దిరోజులుగా తనిఖీలు చేస్తున్నారు మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిగా పెట్టిన పోలీసులు ప్రభావిత గ్రామాల్లో కార్డను చర్చ్ నిర్వహించడమే కాకుండా జాతీయ రహదారిపై వాహన తనిఖీలు ముమ్మరం చేస్తూ ప్రయాణికుల బ్యాగులను సైతం తనిఖీ చేస్తున్నారు అపరిచిత వ్యక్తుల చిరునామాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ జవాన్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు తరలిరావాలి

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు సాధన ధ్యేయంగా నేడు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఉదయం 10 గంటల నుండి జరిగే సదస్సుకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఉద్యమకారులందరూ తరలిరావాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు క్రిస్టఫర్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని విశాల భారతి ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కూడా ఉద్యమకారులను గుర్తించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చాంద్, సంగిశెట్టి జనార్ధన్, రమేష్ ,శ్రీనివాస్ ఉమా, కల్యాణి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బీఆర్ఎస్‌లో చేరికలు

**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మంత్రి ఎర్రబెల్లి**



పాలకుర్తి, విశాల భారతి :
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి సుమారు 500 మంది యువకులు బీఆర్ఎస్ లో చేరారు. పాలకుర్తి నియోకవర్గం కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు ఈరెంటి సాయి ఆయనతోపాటు చెన్నబోయిన అనిల్ మహ్మద్ పాషా చెన్నబోయిన సంతోశ్ కె.పవన్ కె. కుమార్ ఎన్.యాకన్న ఇ యశ్వంత్ ఈ పవన్ ఎం.పవన్ ఎన్ సందీప్ ఎన్.మహేశ్ సీహెచ్ ప్రకాశ్ తదితర యువకులు మరో 500 మందితో కలిసి బిఆర్ ఎస్ లో చేరారు. కొడకండ్ల మండలం పాఖాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పల్లె శ్రీకాంత్ ఉడుత సంపత్ తదితరులు బిఆర్ ఎస్ లో చేరారు. అలాగే బిజెవైఎం జనగామ జిల్లా కార్యదర్శి బండారి హరి కృష్ణ బిజెపి కొడకండ్ల మండల నాయకుడు బండారి యాదగిరిలు బిఆర్ ఎస్‌లో చేరారు. అలాగే రాష్ట్ర ఇజిఎస్ డైరెక్టర్ అందె యాకయ్య ఆధ్వర్యంలో బిఎస్ పి కొడకండ్ల యువజన నాయకుడు అందె శ్రీవరుణ్ సామాజిక కార్యకర్త కాగితపు నరేశ్ కె. శ్రీకాంత్ తదితరులు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాలకుర్తి చౌరస్తాలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి వారిని పార్టీలోకి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాగా క్రేన్ ద్వారా భారీ గజమాలను మంత్రికి వేసి సత్కరించారు అలాగే చౌరస్తా నుంచి గుడివాడ పాలకుర్తి దేవాలయం మీదుగా పాలకుర్తి క్యాంపు కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ డిసిసిబి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి ఎన్ ఆర్ ఇ జి ఎస్ డైరెక్టర్ అందె యాకయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ ఉపాధ్యక్షుడు కీసర ఉమేందర్ రెడ్డి ఎండీ ఆసీఫ్ సీనియర్ నాయకులు బాకీ ప్రేమ్ కుమార్ వీరారెడ్డి నారాయణరెడ్డి ఏడునూతు గ్రామ రైతు కో ఆర్డినేటర్ పొడిశెట్టి వెంకన్న ఎఫ్ ఎస్ సిఎస్ డైరెక్టర్లు కుమార్ యాకన్న వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్ దూలం సతీశ్ పాల్గొన్నారు.



## పేదలకు ఇండ్లు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం

**మహబూబాబాద్ కురవి, విశాల భారతి :** బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చి పదేండ్లు కావొస్తున్నా.. పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, చేతగాని ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రంలో జరిగిన గుడిసె వాసుల సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని గొప్పలు చెప్పుకొని నేటికీ ఎక్కడా సరిగా ఇవ్వలేక చతికిలబడిందన్నారు. గృహలక్ష్మి పథకాన్ని కేవలం బీఆర్ ఎస్ కార్యకర్తలకు మాత్రమే శాంక్షన్ చేస్తున్నారన్నారు. ఇది పూర్తిగా పేదలను మోసం చేసే ఎన్నికల పన్నాగమని విమర్శించారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా జిల్లా యంత్రాంగం ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, గ్రామ కార్యదర్శి తురక రమేష్, అప్పాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ తోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి

**చిట్యాలలో మేడి ప్రియదర్శిని పర్యటన**

**చిట్యాల, విశాల భారతి :** బీఎస్పీ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ 4వ వార్డులో మేడి ప్రియదర్శిని శనివారం ఉదయం పర్యటించారు. వార్డులో గడప గడప తిరుగుతూ ప్రజలను కలుస్తూ, ఏనుగు గుర్తును పరిచయ చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి కోసమే పార్టీ మారిన అని చెప్పుకుంటూ తిరుగుతున్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలు గాలికి వదిలి పెట్టారన్నారు. ఇప్పుడు ఎలా ఓట్లు అడగడానికి ప్రజల దగ్గరికి వస్తారని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కోశాధికారి మునుగోటి సత్తయ్య,మున్సిపాలిటీ అధ్యక్షులు అవిరేండి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం తెలంగాణకు మణిహారం

**మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**

**మహబూబాబాద్ / తొర్రూర్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వనంలో భాగంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే కాకుండా భావితరాలకు భూగోళాన్ని పరిరక్షించడం పర్యావరణపరంగా సుస్థిర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగవుతున్నాయన్నారు. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి వర్షపాతం తగ్గిపోతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు తెలంగాణకు అటవీ విస్తీర్ణం 24 శాతం నుంచి 33 శాతానికి పెంచే లక్ష్యంతో దశాబ్ది వనాలకు శ్రీకారం చుట్టిందని ప్రజలను రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు నడుపుతుంది అన్నారు. చైనా, బ్రెజిల్ తర్వాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మానవ ప్రయత్నంగా ఖ్యాతి గడించింది అని వీటితో సమతుల్యం కాపాడడంతో పాటు జీవనోపాధి కల్పన మంచి వర్షపాతం నమోదు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ పుప్పాల సరస్వతి, ఏఈ రంజిత్,ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,మేనేజర్ కట్టాస్వామి ,కాలేజీ ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి ,కౌన్సిలర్లు సునీత జై సింగ్,గుగులోత్ శంకర్, కర్నె నాగ జ్యోతి నాగరాజు, దొంగరి రేవతి శంకర్,బిజ్జాల అనిల్ మాధవి,మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు,సిబ్బంది డిగ్రీ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలి

**మహబూబాబాద్ కేసముద్రం, విశాల భారతి :** కేసముద్రం మండలం కల్వల గ్రామం శివారులో ఉన్న టీఎస్ మోడల్ స్కూల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆప్ స్టూడెంట్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ విద్యార్థుల పిలుపు మేరకు విజిట్ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నామన్నారు. మోడల్ స్కూల్ కి వెళ్లడానికి కనీసం విద్యార్థులు సంవత్సరానికి 15,000 నుండి 20వేల రూపాయల వరకు ఖర్చుపెట్టి ఆటోలో ఎక్కి వెళ్తున్నారు అని అన్నారు. ఇప్పటివరకు పాఠశాలకు వెళ్లడానికి కనీసం బస్సు సౌకర్యం లేకపోవడం దారుణం అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కనీసం చేతులు, తిన్న ప్లేట్లు కడుక్కోవడానికి నీళ్లు కరువయ్యాయన్నారు. మధ్యాహ్న భోజనం పరిస్థితి చూస్తే పాఠశాలలో దీనమైన స్థితిలో ఉందని మంచినీళ్ల చారు దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారని పాఠశాలలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ మెనూ పాటించడం లేదన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సమయపాలన పాటించడం లేదన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.వై.ఎస్.ఎస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు గుగులోతు శరత్, నల్లకుంట రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన

**పాలకుర్తి, విశాల భారతి :** తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో రజాకార్ల పాలనను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ఎమ్మెల్యే ప్రవాస్ యోజన " కార్యక్రమం శనివారం పెద్దవంగర మండలంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే మహేష్ తంగినకై తో కలసి పాల్గొన్న జనగామ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి ఈసమావేశంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా బూత్ స్థాయిలో బిజెపి బలోపేతం చేసే అంశాలు స్థానిక సమస్యలు కార్యకర్తల తక్షణ కర్తవ్యం వంటి పలు అంశాలపైన సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



## హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి ,విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి సోమనాథ స్మృతి వనం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహిళలతో కలిసి మొక్కలు నాటారు. మంత్రి మాట్లాడుతూ" హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనది ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చింది. ఇదంతా సీఎం కెసిఆర్ వల్లే సాధ్యం అయింది. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7% గ్రీనరీ పెరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలి అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, జెడ్పి సీఈఓ డిఆర్డిఓ అటవీ వివిధ శాఖల అధికారులు మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## డోర్నకల్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

**మహబూబాబాద్ డోర్నకల్, విశాల భారతి :** డోర్నకల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ.. డోర్నకల్ విద్యార్థుల చిరకాల వాంఛ అయిన జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం ఈనెల 29న జరిగే నిరవధిక దీక్షను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల లేక విద్యార్థులు అని అవస్థలు పడుతున్నారని, చదువుకోవడానికి దూరం ప్రాంతాలు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది విద్యార్థులు మధ్యలోనే డ్రాప్ అవుట్ అయ్యి చదువును ఆపేశారని ఆవేదన చెందారు. డోర్నకల్ మండలం లో ఉన్న ప్రజలు, మేధావులు, వివిధ పార్టీల, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల లీడర్లు హాజరై మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సింహాద్రి , మండల నాయకులు దివ్య, స్వప్న, వినయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**గరిడేపల్లి , విశాల భారతి :** అనారోగ్య కారణాలతో మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామ పరిధిలో జరిగింది. స్థానిక ఎస్సై పి.వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పోనుగోడు గ్రామానికి చెందిన కంచర్ల మంజుల (39) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. అనారోగ్య సమస్యలు రోజు రోజుకీ పెరుగుతుండడం తో బాధ భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మ చేసుకుంది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు కలరు. మృతురాలి తమ్ముడు బుసిరెడ్డి జనార్ధన్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**మహబూబాబాద్ /తొర్రూరు , విశాల భారతి :** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తొర్రూర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రాంజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని సోమారపు కుంట తండాకు చెందిన బానోతు వెంకన్న (41) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల సమీప బంధువుకు ఇతరుల దగ్గర రూ.10 లక్షల మేర అప్పును సమకూర్చి ఇచ్చాడు. బంధువు తరపున ఆ మొత్తానికి వెంకన్న వకల్తా పుచ్చుకున్నాడు. కాగా బంధువు అప్పు తీర్చకపోవడంతో అప్పులు ఇచ్చినవాళ్లు వెంకన్నను వేధించడం మొదలుపెట్టారు. దీంతోపాటు వెంకన్న అక్క కుమార్తె వివాహం నిమిత్తం మేనమామగా కానుకలు ఇవ్వాల్సి ఉండటంతో.... బంధువు తరపు అప్పులు తీర్చలేనని, అక్క కుమార్తెకు కానుకలు ఇవ్వలేకపోతున్నానని మనస్తాపం చెందిన వెంకన్న తండాలోని దుర్గమ్మ గుడి సమీపంలో పురుగుల మందు సేవించాడు. గుర్తించిన స్థానికులు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతునికి భార్య మమత, బాబు, పాపలు ఉన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్**



**మహబూబాబాద్, విశాల భారతి :**
మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా లో వివిధ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరాయి అన్నారు. అలాగే చాలా పాఠ శాలలలో విద్యార్థులకు మూత్రశాలలు లేవు అని, మండలంలో మన ఊరు మన బడి కార్యక్రమం అన్ని పాఠశాల వర్తింపజేయాలన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మన ఊరు మన కార్యక్రమం కాంట్రాక్టర్ల పాలు అయిందని, మండలంలో ఉన్న పాఠశాలలకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల పిడిఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని కోరుకుంటామని హెచ్చరించారు.



## బీసీ జనగర్జన సభను సక్సెస్ చేయండి

**సూర్యాపేట , విశాల భారతి :** సెప్టెంబర్ 10న సూర్యాపేటలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో జరిగే బీసీ జన గర్జన బహిరంగ సభను సక్సెస్ చేయాలని బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొల్క వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట పట్టణం విద్యానగర్ లోని బీసీ ఆఫీస్ లో మాట్లాడుతూ ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల లీడర్లు, ప్రజా ప్రతినిధులు, మహిళలు , ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సతీష్ నాయి బ్రాహ్మణ, కిషోర్ గౌడ్, సందీప్ నాయుడు, కరుణాకర్ ముదిరాజ్, ప్రశాంత్ రజాక్, నవీన్ కుమ్మరి, అంజి యాదవ్ వివిధ అన్ని కులాల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసీల్దార్ ను కలసిన మండల రేషన్ డీలర్లు

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** అమీన్ పూర్ మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ సురభి గౌరీ వత్సలను డీలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం అమీన్ పూర్ తహసీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డితో పాటు పలువురు రేషన్ డీలర్లు తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన డిప్యూటీ తహసీల్దార్ మహేష్, కార్యాలయ సిబ్బందికి డీలర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మండలం పలువురు రేషన్ డీలర్లు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజా గర్జన సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పటాన్ చెరువిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన చేవెళ్ల ప్రజాగర్జన సభకు పటాన్ చెరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో రామచంద్రాపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభకు పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిసిసి ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి;** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్ర రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములై హరిత తెలంగాణగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హనుమంత రెడ్డి, గోపాలమ్మ కమిషనర్ సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మైత్రి హిల్ వ్యూ కాలనీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా

**జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మైత్రి హిల్ వ్యూ కాలనీలో మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలు అతి త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, అధికారులతో మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి లు యాదగిరి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

**కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్..**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు హరితహారం ముగింపు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి కమిషనర్ సంగారెడ్డి తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఆగొద్దు..ముందుకు సాగండి..

- నీలం మధుకు పెరుగుతున్న మద్దతు
- ఎన్నికల బరిలో నిలవాలని అభిమానంతో 'లక్ష' సాయం

**పటాన్ చెరువిశాలభారతి :** నీలం మధు ముదిరాజ్ కు బీఆర్ఎస్ అధిష్టానం టికెట్ నిరాకరించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్ర స్థాయిలో అన్ని బీసీ వర్గాలు, సబ్బండ వర్గాల ప్రజలు నీలం మధుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో సబ్బండ వర్గాల ప్రతినిధిగా పటాన్ చెరు అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాల్సిందేనని పట్టు బడుతున్నారు. ఇంటింటికి తిరిగి గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు. వెనుకడుగు వేయాల్సిన అవసరం లేదని తామంతా అండగా నిలుస్తామని భరోసా ఇస్తున్నారు.

నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ఖర్చుల నిమిత్తం రెండు రోజుల క్రితం మాజీ పీఏసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి కోటి రూపాయలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాము సైతం జాతి బిడ్డకు అండగా నిలుస్తామని గడ్డ పోతారానికి చెందిన సురారం విజయ లక్ష్మి నగేష్ దంపతులు కుటుంబీకులతో కలిసి శనివారం లక్ష రూపాయలు అందించారు.

సబ్బండ వర్గాల నేతగా ఎన్నికల్లో పోటీ చెయ్యాలని ఈ సందర్భంగా వారు నీలం మధును కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ మరొకసారి పటాన్ చెరు టికెట్ పై పునరాలోచించి నీలం మధుకి కేటాయించాలని డిమాండ్ చేశారు.

అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అండగా నిలబడి ఇంట్లో కూడబెట్టుకున్న లక్ష రూపాయల అందించడం సంతోషంగా ఉందన్నారు. తనను నమ్ముతున్న అభిమానులు, సబ్బండ వర్గాల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరితో చర్చించి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సురారం మనిదిప్, అమృత, షాహిన బేగం, లలిత, జయమ్మ, బిక్షపతి, సత్యా నారాయణ, మహేష్, వీరేష్, నాగరాజు, పర్వతాలు, అనిల్, కిషోర్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సేవలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నూతన సబ్ సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో బస్తి దవాఖానాలు, సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

శనివారం మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ కాలనీ, సాయిరాం కాలనీలలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పిహెచ్సి సబ్ సెంటర్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం చక్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అమీన్ పూర్ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలో మూడు బస్తి దవాఖానాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నూతన సబ్ సెంటర్ల నిర్మాణం పూర్తయితే మున్సిపల్ ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం మణికంఠ హోమ్స్ లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా సహదేవ్

**పటాన్ చెరువిశాలభారతి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పటాన్ చెరు నియోజకవర్గం సుల్తాన్ పూర్ మాజీ సర్పంచ్ అంకగళ్ల సహదేవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నియమించిన కౌన్సిల్ సభ్యుల జాబితాను ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ బీజేపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నియమించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, సహకరించిన పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





## వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రాథమిక వైద్య ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- పచ్చదనం పెంపొందించేందుకు హరితహారం దోహదం

**పటాన్ చెరువిశాలభారతి :** వైద్య రంగానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పిహెచ్సి సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పటాన్ చెరు మండలం.. రుద్రారం, భానూరు, లక్డారం గ్రామాలలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించి తలపెట్టిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాల నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టారని తెలిపారు. ప్రధానంగా పల్లె దవఖానాలు, బస్తీ దవాఖానాలు, పిహెచ్ సిలతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు సైతం కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఆధునిక వైద్య చికిత్సలతో పాటు ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్ష కేంద్రాలు సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పల్లెలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమం నిర్వహించడంతో పాటు లక్షల మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన హరితహారం కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటారు. లక్డారం గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఆయా గ్రామాల సర్పంచులు సుధీర్ రెడ్డి, సువర్ణ మాణిక్ రెడ్డి, ఎంపీటీసీ రాజు సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీపీగెట్ లో మొదటి ర్యాంకు సాధించిన పాత్ లవత్ రమ్య

**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి విశ్వ విద్యాలయాల్లో పీజీ (ఎంఎస్,డబ్ల్యూ) కోర్సు ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో అమీన్ పూర్ కి చెందిన పాత్ లవత్ రమ్యకి రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించింది.అమీన్ పూర్ మండలం డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న మహేష్ భార్య రమ్య 2023లో సీపీ గెట్ పరీక్ష రాసింది. శుక్రవారం విడుదలయిన ఈ పరీక్ష ఫలితాల్లో ఆమెకు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు వచ్చింది. దాంతో ఆమె కుటుంబ సభ్యులు, స్థానికులు, ఆమెను అభినందించారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి :** కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి సందర్భంగా 15 మంది తీవ్రవైకల్య దివ్యాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శివకుమారి, సతీష్ బాబు అనే ఇద్దరి దాతల సహకారంతో పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామం నందిగామ రోడ్ ఇందిరమ్మ కాలనీ లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు ఒక నెలకు సరిపడా కందిపప్పు, నూనె, చెక్కర, కారంపొడి, సబ్బులు, పేస్టు, కొబ్బరినూనె తదితర నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ మస్కులర్ డిస్ట్రోపి అసోసియేషన్ (టి.ఎం.డి.ఎ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మపడతి రవికుమార్ మాట్లాడుతూ మదర్ థెరీసా యావత్తు భారతదేశానికి తల్లిలాగా గౌరవిస్తారని, ఆమె చేసిన సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బాపు వెంకన్న, వాలంటరీ కంచికారి శ్రీనివాస్, దివ్యాంగులు, దివ్యంగుల తల్లిదండ్రులు కాలనీవాసులు పాల్గొన్నారు.







# చెన్నూరు బీఆర్ఎస్, కంచుకోట

- విజయోత్సవ ర్యాలీని తలపించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీ
- మంగళ హారతులు, డప్పు చప్పుడు బతుకమ్మలతో ఎమ్మెల్యే బాల్క సుమన్ కు ఘన స్వాగతం
- వేలాది మంది కార్యకర్తలతో కొనసాగిన ర్యాలీ

**మంచిర్యాల,విశాలభారతి:** చెన్నూర్ ఎమ్మెల్యే టికెట్ తిరిగి బాల్క సుమన్ కి కేటాయించిన సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌక్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ వారు మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం బీఆర్ఎస్, కంచుకోట అని, 82% ప్రజలు బీఆర్ఎస్ కే ఓటేస్తామని సర్వేలు చెబుతున్నాయని అన్నారు.అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రంలో హ్యాట్రిక్ సర్కారు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు .చెన్నూరులో బీఆర్ఎస్ తుఫాన్ నడుస్తుందని,భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నామని, అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ కే ఓటెయ్యాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమం అందించిన ఏకైక ముఖ్యమంత్రి కే.సి.ఆర్ అని, ప్రభుత్వం బీ.ఆర్.ఎస్ అని ఆయన అన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా అభివృద్ధి అనే మహా యజ్ఞం ఆగదని స్పష్టం చేశారు. గతంలో మారుమూల ప్రాంతంగా ఉన్న చెన్నూరు రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా ఎదుగుతుందని అన్నారు.

2014 ముందు పాలించిన ఏ నాయకుడు ఈ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని,ఫలితంగా నియోజకవర్గం అంతా వెనకబడి అభివృద్ధి కి ఆమాడ దూరం లో ఉండేదని అన్నారు.

రాష్ట్రం ఏర్పడక ముందు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న మంత్రులుగా కొనసాగిన ప్రతిపక్ష పార్టీలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. మలిదశ ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో దాదాపుగా రోడ్లు, బ్రిడ్జిలు నిర్మాణం పూర్తి చేసి రవాణా మెరుగు అయిందని అన్నారు. ఇందారం, రసూల్ పల్లి, సుబ్బరామ్ పల్లి, గంగారం, కిష్టంపేట, సుద్దాల లాంటి 18 గ్రామాల వంతెన లు నిర్మించి ఆయా గ్రామాల ప్రజల కష్టాన్ని తొలగించినట్లు తెలియజేశారు. చెన్నూరు పట్టణం నడిబొడ్డున నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ దవాఖాన త్వరలో ప్రారంభిస్తామని, పట్టణానికి అనుకొని నిర్మిస్తున్న వంద పడకల దవాఖాన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సుమారు 500 కోట్ల రూపాయల తో మూడు మున్సిపాలిటీలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.నాలుగు కోట్లతో నాలుగు ఎకరాల్లో చెన్నూర్ బస్సు డిపోని ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామని అన్నారు. మందమర్రిలో నిర్మిస్తున్న 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను క్యాతనపల్లిలో నిర్మిస్తున్న 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు.80 కోట్లతో మందమర్రి రామకృష్ణాపూర్ పట్టణాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని, రానున్న రోజుల్లో ఈ రెండు బ్రిడ్జిలను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీస్సులతో 1658 కోట్లతో నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరం అందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. భారీ వర్షాలతో నీట మునిగిన పంట నివేదికను ముఖ్యమంత్రి కె.సి.ఆర్ దృష్టికి తీసుకెళ్లామని, అసెంబ్లీ వేదికగా నినదించామని తెలియజేశారు.500 కోట్లతో మందమర్రి మండలంలో ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. చెన్నూరులో ప్రతిపక్షాలది మేము విమర్శించే స్థాయి కాదని,వారు మాకు మిత్రులే అని అన్నారు.చేసిన అభివృద్ధి ప్రజల ముందు ఉంది. ప్రజలపై నాకు పూర్తి విశ్వాసం ఉందిని పేర్కొన్నారు.భారీ మెజారిటీతో ఆశీర్వదిస్తే ఉద్యమ స్ఫూర్తితో నూరు శాతం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,ప్రజలందరూ బీఆర్ఎస్ కే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు




## గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్జి ముఖేష్

**మంచిర్యాల,విశాలభారతి:**తాండూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనికీ చేసారు బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేష్, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు సరిగా లేనందున సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి ,త్రాగు నీటి సమస్య, మరుగుదొడ్లు, తరగతి గదులలో విద్యార్థినిలకు ఫ్యాన్లు, బెంచీలు తదితర సదుపాయాలపై ఆరాతీసి వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు, విద్యార్థులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు.




## ఓటర్ నమోదు కార్యక్రమం

**ప్రారంభించిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ పరిధిలోని 11వ డివిజన్లో శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్లో తేదీ 26 82023 నుండి 2782023 రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు నమోదు కార్యక్రమం మద్ది యుగంధర్ రెడ్డి 11వ డివిజన్ కార్పొరేటర్ చేతులమీదిగా ప్రారంభించారు.

కావున ఓటరు నమోదు చేసుకోవడానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతోక్కరు, అక్టోబర్ 12023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులు ఓటరు నమోదు చేసుకోవడానికి అర్హులు కావున అర్హతకాలవారు తప్పకుండా ఓటరు నమోదు, ఎవరిదన్న పేరు సవరణ, ఓటుకు సంబందిత సేవలకు వినియోగించుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి ఆదిత్య మోహన్. ప్రవీణ్ మరియు మునిసిపల్ సిబ్బంది సుమతి,హేమ,రవి పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులు ప్రారంభం

**తుర్కయంజాల్, విశాలభారతి:**ఇబ్రహీంపట్నం ఆర్టీవో కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం కోసం అభయ ఫౌండేషన్ సహకారంతో నిర్మిస్తున్న సెడ్ నిర్మాణ పనులకు శనివారం ఇబ్రహీంపట్నం రవాణా శాఖ అధికారి మాచర్ల రఘునందన్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ కార్యాలయంకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం కోసం సుమారు 400 మందికి కూర్చునే విధంగా షెడ్యూల్ నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అవే ఫౌండేషన్ సేవలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తో పాటు కర్ణాటకలో కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. నేను కూడా అభినంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీద ప్రజలకు, నిరుద్యోగులకు డ్రైవింగ్ , కుట్టు మిషన్లు, బ్యూటిషన్ తదితర సేవలను కల్పిస్తున్నందుకు అభినందనీయమని అన్నారు. అభయ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ .రామచంద్ర మూర్తి, ఏవో కృష్ణారావు, ఎం వి ఐ లు గోవర్ధన్ రెడ్డి, వాసుదేవరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి

**మఠంపల్లి, విశాల భారతి :** స్థానిక మఠంపల్లి మండల కేంద్రంలోని శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుభవార్త దేవాలయ చర్చ్ ఫాదర్లు పసల మార్టిన్, బ్రదర్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవలు మరువలేనివని, వారు ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, వారిని మార్గదర్శకంగా తీసుకొని ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయ భారత్ రెడ్డి, దేవాలయ పెద్దలు తుమ్మ జార్జ్ రెడ్డి, గాలి చిన్నపురెడ్డి, తిరుమలరెడ్డి బాల రెడ్డి, గాలి జార్జ్ రెడ్డి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**శాలిగౌరారం, విశాల భారతి :** తెలంగాణ వజ్రోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఆకారం గ్రామంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగొని వెంకన్న గౌడ్, సర్పంచ్ కందాల సమరం శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, బస్వ రాజు, పొనగొని శంకరయ్య గౌడ్. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి

**తుంగతుర్తి, విశాల భారతి :** తెలంగాణ ప్రభుత్వ హయాంలో శరవేగంగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ పేర్కొన్నారు. శనివారం తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో జెడ్పీ నిధుల నుండి రూ.5 లక్షలు, ఎంపీపీ నిధుల నుండి రూ.6 లక్షల తో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల నిర్మాణానికి కవిత రాములు గౌడ్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి తో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిచ్చారని గుర్తు చేశారు. రోడ్లు, ఇంటింటికి భగీరథ నీరు, వైకుంఠదామాల నిర్మాణం, హరితహారం ద్వారా చెట్ల పెంపకం తదితర సదుపాయాలను కల్పించిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కిషోర్ కుమార్ సహకారంతో ఒక్కో గ్రామంలో కోట్లాది రూపాయలతో పనులు జరిగాయన్నారు. అనంతరం గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్త పోలేపాక లింగమయ్య అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి క్వింటాల్ బియ్యం రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, గ్రామ కార్యదర్శి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉప సర్పంచ్ పోలేపాక పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీను పాల్గొన్నారు.

**కోటి మొక్కల నాటడమే ప్రభుత్వ లక్ష్యం**

మండల పరిధిలోని గానుబండ గ్రామంలో హరితహారం కార్యక్రమానికి ఎంపీపీ కవిత ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రా రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, ఏపీఓ కృష్ణయ్య, గ్రామ కార్యదర్శి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పాల్గొన్నారు.



## 'కోటి వృక్షార్చన'భావితరాలకు స్ఫూర్తినివ్వాలి

**ఎమ్మెల్యే శంకర్ నాయక్, కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్ గూడూర్, విశాల భారతి :** కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు మండలం అప్ప రాజుపల్లి పరిధి అటవీ ప్రాంతంలోని జగన్నాయకుల గూడెం వద్ద మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ , కలెక్టర్ శశాంక, డీఎఫ్వో రవి కిరణ్ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , కలెక్టర్ మాట్లాడుతూ.. మానుకోటను చెట్ల మానుల కోటగా చూడాలని ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలలోని 4 మున్సిపాలిటీలలో 36 శాతం అంటే 3 లక్షల 20వేల ఎకరాలు అడవి ఉండాలని, కానీ భూములు ఆక్రమణకు గురి కావడంతో 30 శాతం అడవిని కోల్పోయామన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 24 శాతమే అడవి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం 8 విడతలుగా హరితహారం చేపట్టి సుమారు 40 లక్షల మొక్కలు నాటిందన్నారు. మొక్కలను నాటడమే కాదని సంరక్షించుకోవడంలోనే మనపై బాధ్యత ఉందన్నారు. వర్షాలు కురవాలన్నా, పంటలు పండాలన్న అడవి ఉండి తీరాలన్నారు జిల్లాలోని కేవలం 3 మండలాలైన కొత్తగూడ గంగారం బయ్యారం లలోనే మాత్రమే అడవులు ఉండటంచే అధిక వర్షాలు పడుతున్నాయని తెలియజేశారు. ఆస్తి అంటే సముపార్జించింది కాదని ప్రకృతి ప్రసాదించేదే నిజమైన ఆస్తి అన్నారు. చెట్లు నాటే కార్యక్రమాన్ని సంప్రదాయంగా చేపట్టాలని పిల్లలకు చిన్నతనం నుండే అలవాటుగా చేయాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్ మాట్లాడుతూ జిల్లాలో 13 లక్షల ఎకరాలలో అడవిని పునరుద్ధరించామన్నారు. విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




## ఘనంగా నాతరి స్వామి వివాహ వార్షి కోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి,విశాలభారతి:**బెల్లంపల్లి పట్టణం లోని తాజ్ బాబా సేవాసమితి అధ్వర్యంలో బెలంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామీ సంధ్యా రాణీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని కర్షల ఘట్టం గ్రామంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిది. ఈ కార్యక్రమం సందర్భంగా తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షలు ఉస్మాన్ పాషా మాట్లాడుతూ ఇలాంటి వివాహ వార్షికోత్సవ వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అన్నారు. తాను తన బృందంతో తిర్యని, కొలాం గొంది లాంటి దట్టమైన అటవీ , లోతట్టు ప్రాంతాలకు ద్విచక్ర వాహనాల పై వెళ్లి అక్కడ చేసే సేవా కార్యక్రమాలను గమనించి త్వరలో ఒక వాహనాన్ని ఏర్పాటు చేస్తానని సోదరుడు నతరి స్వామి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇటీవలే బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన అర్హత పత్రాన్ని అధిష్టానానికి అందజేసిన నాతరి స్వామి కీ ఆ దేవుని దయతో పార్టీ టికెట్ వచ్చి ఎమ్మెల్యే గా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి యువత,నిరుద్యోగులకు బెల్లంపల్లి లోనే ఉపాధి అవకాశాలను కల్పించాలని, భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవాసమితి సభ్యులు శ్రీనులాల్,హాజీ బాబా,ఉమేర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట, విశాల భారతి :** ఎన్నికలు సమీపిస్తుండడంతో సూర్యాపేట నియోజకవర్గ లో గులాబీ పార్టీ దూకుడు పెంచింది. సూర్యాపేట ఎమ్మెల్యే, మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్శితులై వివిధ పార్టీల కార్యకర్తలు, లీడర్లు బీఆర్ ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా సూర్యాపేట రూరల్ మండలం కాసారబాద్, సపావత్ తండా కు చెందిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పార్టీ ని వీడి, మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిపై ఇతర రాష్ట్రల ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేసీఆర్ కు మద్దతుగా ఊరు, వాడ ఏకం కావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ రెడ్డి, జడ్పీటిసి జీడి బిక్షం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఈదుల యాదగిరి, సంకరమద్ధి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**హాజరైన నాతరీ స్వామి**

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంతోష్ సింగ్ హాస్పిటల్ లో శనివారం నాడు మదర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు , హాస్పిటల్లో పనిచేస్తున్న నర్సులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, కార్యదర్శి వంగల చక్రపాణి, డిస్టిక్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ కట్కూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ పేరాల రాజమల్లు, సభ్యులు పెద్ది రాజేందర్ నల్మాస్ సంతోష్, రీజన్ సెక్రెటరీ పైడాకుల రాజన్న, ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతరి స్వామి హాజరయ్యారు, దీనిలో భాగంగా నాతరి స్వామి పెళ్లి రోజు పురస్కరించుకుని హాస్పిటల్లోని, అందరికీ స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా నాయకులు గిల్లి జయరాం, అఫ్జల్ బాయ్, ఆడెపు మహేష్, గట్టయ్య తదితరులు, పాల్గొన్నారు.





# బిజెపికి 70సీట్లు కాయం

**వరి కొనుగోలులో బిఆర్ఎస్ భారీ అవినీతి ఎంపీ అరవింద్**

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఎంపీ అరవింద్ ఆవిష్కరించారు.బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా బైక్ ర్యాలీలో కర్ణాటక ఎమ్మెల్యే శశికళ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ బిజెపి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.
రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం చేయని అవినీతి లేదని అన్నారు.ఈ అవినీతిలో మంత్రి ప్రశాంత్ రెడ్డికి కూడా వాటా వుందన్నారు.ముఖ్యంగా రాష్ట్రంలో వరి కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు.ఇందులో వచ్చిన డబ్బులతో సీఎం కేసీఆర్ బక్క ఎమ్మెల్యేకి 40కోట్లు ఇచ్చి100 సీట్లు గెలవాలని చూస్తున్నారని అన్నారు. మొత్తం 4000 కోట్లతో ఈ ఎలక్షన్ పూర్తి చేస్తారని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎక్కడ ఉందన్నారు.3 గంటలు ఇస్తే 30సార్లు కాంగ్రెస్ నాయకులను కొంటానని ఎద్దేవా చేశారు.2014,2018లో అదే జరిగిందని,ఇప్పుడు ఎలక్షన్ కాగానే అదే జరుగుతుందని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో బిఆర్ఎస్ కి ఓటు వేసే వారే లేరన్నారు. ప్రపంచంలో ఆకాశం కింద ఎం చేయగలుగుతామో అది చేసి మంత్రి ప్రశాంత్ రెడ్డిని ఓడగొడుతమని తెలిపారు.రాష్ట్రంలో బిజెపికి 70సీట్లు కాయం అని అన్నారు.ఒకవేళ తక్కువ వచ్చిన మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెప్పారు. బిజెపి అధికారంలోకి రాగానే మోదీ పాలన తెస్తామని,రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం కన్వీనర్ మాల్కానగారి మోహన్, మండల అధ్యక్షుడు మహిపాల్,పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య,బాల్కొండ నియోజకవర్గం బీజెవైఎం అధ్యక్షుడు కనికరం మధు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 7,9,10 తరగతి సీట్ల భర్తీకి ఆహ్వానం

**ధర్పల్లి,విశాలభారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల యందు ఏడవ, తొమ్మిదో, పదవ తరగతులలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ కోసం ఆసక్తి గల అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు నేరుగా ఆయా తరగతులలో ఖాళీల బట్టి తీసుకోవడం జరుగుతుందని. ఒకవేళ పరీక్ష రాయని విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో సంప్రదిస్తే వారికి పరీక్షలు నిర్వహించి తీసుకొనబడుతుంది. కావున ఆసక్తిగల వారు 28.ఆగస్టు 2023న పాఠశాలలో సంప్రదించగలరు. ఇట్టి స్పాట్ అడ్మిషన్ విద్యార్థులు వినియోగించుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ తెలిపారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్నీ కాపాడుకోవాలి

**షేక్ ముంతాజ్**

**ఆమనగల్లు,విశాలభారతి:** ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కడ్తాల్ మండల తహసిల్దార్
షేక్. ముంతాజ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి
సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం గ్రామ పంచాయతీ ద్వారా చేపట్టడం అద్భుతమైన ఫలితాలను ఇస్తుందన్నారు. శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో కోటి మొక్కల కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణంలో కాలుష్యాన్ని నివారించవచ్చునని వర్షాలు మెండుగా కురుస్తాయని తద్వారా సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు ఉండవని
అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఈ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం దగ్గర ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమం గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు.
కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి,మల్లయ్య, బిక్షపతి, గణేష్, ఏఎంసి డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు యాదగిరి రెడ్డి, రామచంద్రయ్య,మంకీ శ్రీను, రామచంద్రారెడ్డి, వెంకటయ్య గౌడ్,గంద రాములు, అశోక్ రెడ్డి, జల్కం రమేష్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో, కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**అసెంబ్లీ ప్రవాస్ యోజనలో మంగళూరు సౌత్ ఎమ్మెల్యే వేద వ్యాస్ కామత్**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణలో, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంగళూరు సౌత్ ఎమ్మెల్యే వేద వ్యాస్ కామత్ అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు పసుల నరసింహ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన అసెంబ్లీ ప్రవాస్ యోజన వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని,ప్రధాని మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ నియంత్రుత్వ, నిరంకుశ, కుటుంబ పాలనకు ప్రజలు వ్యతిరేకంగా వున్నారని ,ఈ వ్యతిరేకతను పార్టీ నాయకులు, కార్యకర్తలు అందిపుచ్చుకొని అధికార బిఆర్ఎస్ ను గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె ఆనంద్, పల్లె అంజయ్య, మోటె శ్రీనివాస్, సొప్పరి నరసింహ, మధు సుధన్ గౌడ్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, సిల్వేరి లింగయ్య, మండల కార్యదర్శి రఘురాం గౌడ్, ఓబీసీ యుగంధర్, ఎస్టి మోర్చా రాజు నాయక్, ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజు, బండ వెంకటేష్, వీరమల్ల సంతోష్, ఉదయ్ గౌడ్, మణికంఠ, ఐలయ్య, కుమారస్వామి, విట్టల్ గౌడ్, భక్తవత్సల్, కంచుకోట మహేష్, పల్లె ఆంజనేయులు, జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అమ్రేష్ పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసే బిఆర్ఎస్ చెంతకు

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ లో చేరుతున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని చౌదరిగూడెం, నాగులపల్లి, చౌలపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అన్ని వర్గాలకు, అన్ని కులసంఘాలు, కులవృత్తులకు ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమం, సర్వమత సమ్మేళనంతో ముందుకు వెళుతుందని, పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త పాటుపడి ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్తను పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, షాద్నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ గౌడ్,నాయకులు జమాల్ ఖాన్,అనపోసల సత్యనారాయణ,ఆవుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ భవన నిర్మాణానికి లక్ష రూపాయల సహాయం

**ఆమనగల్లు,విశాలభారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీలోని బిసి కాలనీలో అసంపూర్తిగా ఉన్న హోలీయ దాసరి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నేత, ఐక్యత ఫౌండేషన్చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతగా రూ.1 లక్ష .. 3నెలల క్రితం అందజేయడం జరిగిందని ఇప్పటి వరకు ఈ భవన నిర్మాణానికి 2 లక్షల రూపాయల సహాయంఅందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. హోలీయ దాసరి సంఘం కోరిక మేరకు అసంపూర్తిగా వున్నా మా కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని చూసి, తన వంతు సహాయంగా రూ. 2 లక్షలు అందించి,నిర్మాణం పూర్తి కావడానికి సహకరించిన రాఘవేందర్ రెడ్డికి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడుబిట్టు రాములు, గౌరవ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, రాములు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సాయిలు, ఎల్లయ్య, లక్ష్మి నర్సింహ, లక్ష్మినారాయణ, గణేష్, సురేష్, సాయిబాబు, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసిఆర్ ప్రకృతి ప్రేమికుడు

- పచ్చదనం పెంపులో నేడు తెలంగాణ నెంబర్ వన్
- భవిష్యత్ తరాలకు మనం అందించే సంపద పచ్చదనమే
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు.స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ముగింపు వేడుకల్లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలోని స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి రైతు వేదిక వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి మంత్రి వేముల మొక్కలు నాటారు .ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే భృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం,గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందన్నారు. పచ్చదనం పెంపులో నేడు తెలంగాణ నెంబర్ వన్ అయ్యింది అన్నారు. సమాజ హితం కోసం చేపట్టిన గొప్ప కార్యక్రమం హరితహారమని,ఓట్ల కోసమో,సీట్ల కోసమో కానేకాదని మంత్రి స్పష్టం చేశారు.భవిష్యత్ తరాలకు మనం అందించే సంపద పచ్చదనమే అని అన్నారు.సీఎం కేసిఆర్ ప్రకృతి ప్రేమికుడని అందుకే రాజకీయాలకు సంబంధం లేకుండా హరితహారం చేపట్టి గ్రీనరి పెంపుకు శ్రీకారం చుట్టారని వివరించారు.

## 30న ఎంబిసి ఆత్మగౌరవ భవన శంకుస్థాపన

**తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి.**



**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర సంచార జాతులు ఆత్మగౌరవ భవన్ ఈనెల 30న ఉప్పల్ బాగాయత్ లో శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి తెలిపారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉప్పల్ బాగాయత్ లో ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం 10 ఎకరాల స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. భవన నిర్మాణం చేపట్టాలని అందుకు భూమి పూజ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు లెటర్ రాసినట్లు తెలిపారు. వెంటనే స్పందించి శంకుస్థాపనకు డేట్ ఫిక్స్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లకు సంచార జాతి ప్రజల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర రాజధానిలో ఆత్మగౌరవం ఏర్పాటు జరుగుతున్నందున ఎంబీసీ కార్పొరేషన్ సంచార జాతి కులాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



**అస్సాం బిజెపి ఎమ్మెల్యే పరమానంద బిష్మోయ్.**

**ముషీరాబాద్,విశాలభారతి:** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అస్సాం రాష్ట్రానికి చెందిన బిజెపి ఎమ్మెల్యే పరమానంద బిష్మోయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం బోలాక్పూర్ లోని గంగపుత్ర సంఘం హాల్ లో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకుల సమావేశం మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సికె శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పరమానంద బిష్మోయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి కుంభకోణాలతో మునిగిపోయిందని విమర్శించారు.అనంతరం నియోజకవర్గంలో ఎనిమిది రోజులుగా నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన సమీక్ష సమావేశం ముషీరాబాద్ లోని ఆర్యవైశ్య భవనంలో బిజెపి కన్వీనర్ రమేష్ రామ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే పరమానంద బిష్మోయ్ 8 రోజుల ప్రవాస్ యోజన కార్యక్రమం వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రవి చారి, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, నల్గొండ ఇంచార్జ్ భరత్ గౌడ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జి. సూర్యనారాయణ శర్మ, కార్యవర్గ సభ్యులు జమాల్పూర్ నందు, బద్రి నారాయణ, అరుణ్ కుమార్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ పోలీస్ కమిషనరేట్ భవన భూమి పూజ

**ఏర్పాట్లు పరిశీలించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.**

**మేడిపల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 31 న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి చామకూర మల్లారెడ్డి, రాచకొండ CP దేవేంద్ర సింగ్ చౌహన్ IPS ఆదేశాల మేరకు భారీ ఏర్పాట్లు చేసేందుకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పాలక మండలి, పోలీస్ శాఖ ప్రణాళికలు తయారు చేశారు. నగర పరిధిలో నూతనంగా నిర్మించనున్న రాచకొండ పోలీస్ కమీషనరేట్ భవన భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మేడిపల్లి CI గోవర్ధన గిరి, మున్సిపల్ కమీషనర్ ఇస్లావత్ నమ్య కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, కొడే పోచయ్య, భీం రెడ్డినవీన్ రెడ్డి, కో ఆప్షన్ బోడిగె రాందాస్ గౌడ్, నాయకులు జావీద్ ఖాన్,మల్లం వెంకటేష్, ప్రభు, DEE శ్రీనివాస్, ACP శ్రీనివాస్, SI ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## 119 అసెంబ్లీ నియోజకవర్గంలో ఆప్ పోటీ

- అవినీతి రహిత పాలన ఆమ్ ఆద్మీ పార్టీది.
- రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్.

**ముషీరాబాద్,విశాలభారతి:** దేశంలోనే వివిధ రాష్ట్రాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి రహిత పాలన మత సామరస్యం తో కూడిన శాంతియుత, మెరుగైన జీవనం అందిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. మెరుగైన జీవనం ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆప్ ను ఆదరిస్తున్నారని తెలిపారు. అద్భుతమైన ప్రజాదరణతో తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ వేగంగా విస్తరిస్తుందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని చెప్పారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు ఆశిస్తున్న ఫలాలను వారికి అందజేస్తున్నందుకే దేశంలోనే కోట్లాదిమంది ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. అతి తక్కువ సమయంలో జాతీయ పార్టీ హోదాను పొందడం అద్భుతం కంటే తక్కువ కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ హరి చరణ్, సాల్మన్ రాజు, మహమ్మద్ మజీద్, బుర్ర రాముగౌడ్, పాండురంగారావు, రాకేష్ సింగ్, విజయ్, ప్రణయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట లో పండుగలా కోటి వృక్షార్చన



**మొక్కలు నాటిన మంత్రి జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట ,విశాల భారతి :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కోటి వృక్షార్చన కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిదులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనది అని కొనియాడారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని, హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్న మంత్రి సకాలంలో వర్షాలు పడుతుండటంతో ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే స్థాయికి వచ్చామంటే ఇదంతా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యం అయిందన్నారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు పాటుపడాలని మంత్రి జగదీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణమ్మ, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మునిసిపల్ కోఆప్షన్ స్వరూప,మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ద్రోహులకు టికెట్లు ఇవ్వడం సిగ్గుచేటు

- **తుంగతుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడిస్తాం**
- **మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్**

**శాలిగౌరారం ,విశాలభారతి :** తెలంగాణ ద్రోహులకు కేసీఆర్ టికెట్లు ఇవ్వడం సిగ్గుచేటని మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు అన్నారు.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో సామేలు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ కెసిఆర్ కు వ్యతిరేకంగా ఓటు వేసే ఆలోచనకు వచ్చారన్నారు.

అధిక జనాభా ఉన్న మాదిగలకి రావలసిన ఎమ్మెల్యే టిక్కెట్లు, తక్కువ జనాభా ఉన్నవాళ్లకి ఎక్కువ టికెట్లు ఇచ్చి ,మాదిగల ఆత్మగౌరవాన్ని బిఆర్ ఎస్ పార్టీ దెబ్బతీస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాదిగలు ఎవరు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 22 ఏళ్లుగా ఎంతో కష్టపడి పార్టీ నిర్మాణంలో భాగమై చెమటోర్చి ప్రతి గ్రామంలో జెండా ఎగరేసి కార్యవర్గం తయారు చేస్తే నా శ్రమను దోపిడీ చేసి చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టు ఇసుక దోపిడీ ,భూముల దోపిడీ ,బడులు లేవు, ఉద్యోగ అవకాశాలు లేవు వైద్యం లేదు, అడిగిన వాళ్ల మీద కేసులు పెట్టడం ఇవన్నీ తుంగతుర్తిని అభివృద్ధిలో బలహీనపరిచి వెనకకు నెట్టేసి అభివృద్ధి ఏది జరగలేదన్నారు. వర్షాలకి పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇస్తానని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయయి కూడా ఇవ్వలేదని, అగ్రికల్చర్ ఆఫీసర్ కూడా అందుబాటులో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి బరాబర్ పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు మందుల సామేలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

**నడిగూడెం, విశాల భారతి :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలని మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కాగిత రామచంద్రపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించించిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం ,గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని అన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలిపారు. హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనదని అన్నారు.ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది. సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారు.తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందని అన్నారు. ఇదంతా సీఎం కెసిఆర్ వల్లే సాధ్యం అయిందని అన్నారు. సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, ఎంపీఓ వై లింగారెడ్డి ,ఏపీవో నగేష్, ఈసి ఉమ్లు నాయక్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు,అంగన్వాడి టీచర్లు,, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# తెలంగాణ పచ్చదనంలో నెంబర్ 1

**కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్**

**మణుగూరు విశాల భారతి :** మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీలో హరితహారం లో భాగంగా శనివారం నాడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కూనవరం సర్పంచ్ ఎనీక ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత హరితహారం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ కోట్లాది మొక్కలను నాటిస్తున్నారని అన్నారు. శనివారం ఒక్కరోజు కోటి మొక్కలు నాటే హరితహారం కార్యక్రమాల్లో భాగంగా పలు చోట్ల అటవీ ఆధికారులతో కలిసి మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా కేటాయించిన మొక్కలను నాటించడమే కాక సంరక్షించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.హరితహారం కార్యక్రమాల్లో పచ్చదానాన్ని చేయడంలో అటవీ అధికారుల పాత్ర గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కాలనీ ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లభనేని రమణ, కూనవరం గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వంక సూరయ్య, కూనవరం గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి, కూనవరం ఫారెస్ట్ బీట్ అధికారి పద్మ, మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మడి వీరన్నబాబు, కూనవరం గ్రామపపంచాయతీ బీసీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల మహిళా నాయకురాలు షబానా, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన సర్పంచ్ సుమలత కరుణాకర్

**మహబూబాబాద్ కురవి, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కొత్తూరు (జి) లో సర్పంచ్ కట్ల సుమలత కరుణాకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కట్ల సుమలత కరుణాకర్ మాట్లాడుతూ... భారత వజ్రోత్సవాల్లో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో హరితహారం లో భాగంగా ప్రతి గ్రామమునందు వెయ్యి మొక్కలు నాటాలని ప్రభుత్వం ఆదేశించడంతో అందులో భాగంగా ఈరోజు కమ్యూనిటీ ప్లాంటేషన్ లో వేయి మొక్కలు నాటడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మయూరి, ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ కైలా, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ వాంకుడోత్ వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీకి పూర్వ వైభవం లక్ష్యంగా పనిచేయాలి


- **టిడిపిలో చేరిన పలు ప్రజా,కుల సంఘాల అధ్యక్షులు**
- **తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో...**
- **టిడిపి మహబూబ్ నగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేరిక..**

**హైదరాబాద్, విశాల భారతి:** తెలంగాణ తెలుగుదేశం పార్టీలోకి పలు ప్రజాసంఘాల..కుల అధ్యక్షులు బారీగా చేరుతున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయం మొదలైన క్రమంలో.. వివిధ ప్రజా సంఘాల అధ్యక్షులు టిడిపి వైపు వలసల బాట పట్టారు ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో..బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మినగా గోపి బోయ, తెలంగాణ బేడా బుడగ జంగం హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గగనం వెంకటస్వామి, సావిత్రి భాయ్ పూలే ఫౌండేషన్ ఫౌండర్ సి. పరమేశ్వరి, బిఎచ్పిఎస్ ఉట్కూరి వేదవ్యాస్,ఎం బి రాజేంద్ర ప్రసాద్,ఎస్ డి కమల్ కిషోర్, నవీన్ కుమార్, తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. వారికి తేదేపా పసుపు కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు.ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు.రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. గెలుపు ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కలిసి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తెదేపా తన సత్తా చాటాలని అన్నారు. పార్టీల విధానాలపై నాడు ఎన్టీఆర్ ఇచ్చిన స్పూర్తి, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి వారి సారధ్యంలో..సమర్థ నాయకత్వం, మంచి పాలన కోసం ప్రజలు మళ్ళీ తెలుగుదేశం పాలనను కోరుకుంటున్నారని,అభివృద్ధి, సంక్షేమం కోసం రానున్న ఎన్నికల్లో తెదేపా ను గెలిపించడా నికి ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున చేరికలను ఆహ్వానించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.




# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**శాలిగౌరారం, విశాలభారతి :** లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం మండలం గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ కోరారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురజాల గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత షుగర్, బిపి, పరీక్షలను సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ సేవలు ఒకప్పుడు పట్టణాల్లో ఉండేవని నేడు గ్రామీణ ప్రాంతంలో కూడా లయన్స్ క్లబ్ సేవలు ప్రజల సేవల కొరకు విస్తరించడం అభినందనీయమన్నారు. గ్రామంలో వంద మంది పైగా ఉచిత పరిక్షలు చేసి మందులు పంపిణి చేశారు, అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు, మథర్ థెరిస్సా జన్మదినం పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లోని విద్యార్థులకు బికెట్స్, గర్భిణీ స్రీలకు బ్రేడ్ ప్యాకెట్స్ ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు దునక వెంకన్న, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి,ప్రతినిధులు వడ్లకొండ బిక్షం, దామెర్ల శ్రీనివాస్, కందుకూరి భీష్మచారీ,ఆర్ ఎం డాక్టర్లు అశోక్, నర్సింహాచారి,పంచాయతీ కార్యదర్శి కట్టంగూరి మహేష్ వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# సంగీతమే నా కెరీర్

రాజకీయాలు ఇంట్రెస్ట్ లేదు

ఏ పార్టీ ఆహ్వానాలు పంపలేదు

నేను ఆర్టిస్ట్‌ను, వినోదం పంచడమే నా విధి

పుకార్లు ఎక్కడి నుంచి వచ్చాయో తెలీదు

ఆ వార్తల్లో నిజం లేదు

గోషామహల్ నుంచి పోటీపై రాహుల్ సిప్లిగంజ్ క్లారిటీ

**హైదరాబాద్,విశాలభారతి:**

ప్రముఖ సింగర్, బిగ్‌బాస్ విజేత రాహుల్ సిప్లిగంజ్ రాజకీయాల్లోకి వస్తున్నాడంటూ గతకొద్ది రోజులుగా ప్రచారం ఊపందుకుంది. గోషామహల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే ఛాన్స్ ఉందంటూ రూమర్స్ జోరందుకున్నాయి. తాజాగా ఈ ఊహాగానాలపై రాహుల్ స్పందించాడు. తాను రాజకీయాల్లోకి రావడం లేదని క్లారిటీ ఇచ్చాడు. 'నా మీద చాలా పుకార్లు, ఆరోపణలు వస్తున్నాయి.. నేను రాజకీయాల్లోకి రావడం లేదు. గోషామహల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడం లేదు. రాజకీయ రంగప్రవేశం అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదు. అన్ని పార్టీలలో ఉన్న అందరు నాయకులను నేను గౌరవిస్తాను. నేను ఒక ఆర్టిస్ట్‌ను.. అందరికీ వినోదం పంచడమే నా పని.. నా జీవితమంతా దానికే ధార పోస్తాను. అసలు నేను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వార్తలు ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయో అర్థం కావడం లేదు. నేను సంగీతాన్నే నా కెరీర్‌గా ఎంచుకున్నాను. ఇందులో చేయాల్సింది ఇంకా చాలా ఉంది. ఏ పార్టీ నాకు ఆహ్వానాలు పంపలేదు. నేను కూడా ఎవరినీ ప్రత్యేకంగా కలవలేదు. దయచేసి ఈ రూమర్స్‌ను ఇక్కడితో ఆపేయండి..' అని నోట్ షేర్ చేశాడు. 'పుకార్లు రావడం సాధారణమే.. కానీ ఈ పుకారు మాత్రం మరీ టూమచ్‌గా ఉంది' క్యాప్షన్‌లో రాసుకొచ్చాడు. దీంతో అతడి రాజకీయ అరంగేట్రం అంటూ వస్తున్న వార్తలకు తెరపడింది.

# ఫొటోలు పెట్టొద్దు.. రీల్స్ చేయొద్దు'

- **సిబ్బందికి కేంద్ర పోలీసు బలగాలు వార్నింగ్**
- **హనీట్రాప్కు గురయ్యే ముప్ప పెరుగుతుందని సూచనలు**



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న కేంద్ర పోలీసు బలగాలకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఆన్‌లైన్ స్నేహాల జోలికి వెళ్లొద్దని, సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేయొద్దని.. తమ సిబ్బందిని కేంద్ర పోలీసు బలగాలు హెచ్చరించాయి. వీటి వల్ల హనీట్రాప్కు గురయ్యే ముప్పు పెరుగుతుందని తెలిపాయి. దీంతో సున్నితమైన సమాచారం శత్రువులకు చేరుతుందని వెల్లడించాయి. కొంత మంది సిబ్బంది యూనిఫామ్‌లోనే తమ వీడియోలను సోషల్‌మీడియాలో షేర్ చేస్తున్నట్లు.. ఇటీవల కేంద్ర నిఘా సంస్థలు చేపట్టిన పరిశీలనలో వెల్లడైంది. దాంతోపాటు సున్నితమైన ప్రదేశాల్లో దిగిన ఫొటోలను షేర్ చేయడం, ఆన్‌లైన్‌లో స్నేహితుల కోసం రిక్వెస్ట్‌లు పంపడం వంటి చర్యలను ఆ సంస్థలు గుర్తించాయి. దీనిపై కేంద్ర పారామిలిటరీ, పోలీసు బలగాలకు కేంద్ర నిఘా సంస్థలు లేఖ రాశాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు బలగాలు.. తమ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశాయి. యూనిఫామ్‌లో ఉన్న వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయొద్దని సూచించాయి. ఆన్‌లైన్‌లో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయొద్దని స్పష్టం చేశాయి. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించాయి. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ సిబ్బందికి ఈ ఆదేశాలు అందాయి. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బందికి ఈ ఆదేశాలు అందాయి. ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోధా సైతం తమ బలగాలకు ఇలాంటి హెచ్చరికలే జారీ చేశారు. "విధుల్లో నిర్వర్తిస్తున్నప్పుడు సామాజిక మాధ్యమాలను వినియోగించొద్దు. సున్నితమైన సమాచారాన్ని పోస్ట్ చేయకూడదు. యూనిఫామ్‌లో రీల్స్, వీడియోలు చేయడం లాంటి వాటికి దూరంగా ఉండాలి. హైసెక్యూరిటీ ప్రాంతాలు, ప్రముఖుల వీడియోలు తీయకూడదు." అని హెచ్చరించారు. భద్రతా బలగాల్లో పనిచేస్తున్న వ్యక్తులకు వలపు వల విసిరి.. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని సేకరిస్తున్న ఘటనలు ఈ మధ్యకాలంలో పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.







# ట్రెండ్ మారింది గురూ...!

## విల్లా, హైరైజ్ భవనాలకు పెరిగిన డిమాండ్

## శరవేగంగా అందుబాటులోకి వస్తున్న భారీ ప్రాజెక్టులు

## విలాసవంతమైన జీవనానికి సూచికగా లగ్జరీయస్ భవనాలు

ఒంటికి వేసుకునే దుస్తుల నుంచి కంటికి పెట్టే కాటుక వరకు అన్ని ఆధునిక జీవనశైలిని ప్రతిబింబించే విధంగా ఎంపిక చేసుకుంటున్నారు. ధరల విషయంలో ఏమాత్రం రాజీపడకుండా నచ్చినట్లుగా ఉండేలా చూసుకుంటున్నారు. నిత్యం వినియోగించే వస్తువుల విషయంలోనే ఎన్నో జాగ్రత్తలు తీసుకునే జనాలు... పది కాలాలు కుటుంబంతో కలిసి నివాసం ఉండే కలల సౌధం అంశంలో ఇంకెంత ఆలోచిస్తారు. ఆలోచనతో సరిపెట్టకుండా ఆహ్లాదభరితమైన ఇంటి పరిసరాలు, సమీపంలోనే అన్ని సౌలతులు, ఆధునిక జీవనానికి అవసరమైనట్లుగా నిర్మాణశైలి ఇలా ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేసుకునే విధానం ఇటీవల కాలంలో సర్వసాధారణంగా మారింది. ఒకప్పటిలాగా పుట్టిన ఊరిలో ఇల్లు ఉంటే సరిపోతుందనుకున్న రోజుల నుంచి... ఖచ్చితంగా విలాసవంతమైన ఇంద్రభవనం ఉండాల్సిందేననే స్థాయికి జనాల ఆర్థిక స్థితిగతులు, అభిరుచులు, ఆలోచనలు పురోగతి చెందడంతో ఇప్పుడు అందరి చూపు రాష్ట్ర రాజధానిపై పడింది. అలా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతోపాటు దేశంలోని అన్ని నగరాల నుంచి భాగ్యనగరానికి క్యూ కడుతున్నారు. ఇక్కడ వాతావరణం, భూముల లభ్యత, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో లగ్జరియస్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులను కొనుగోలు చేస్తున్నారు. అలా అల్ట్రా మోడ్రన్ లగ్జరీ విల్లాలు, ఆకాశన్నంటే ఎత్తైన భవనాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దేశంలోనే అత్యంత ఎత్తైన భవనాలు కలిగిన నగరాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంటే... ఇక మోడ్రన్ విల్లాలకు గమ్యస్థానంగా నిలుస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న విల్లా, హైరైజ్ భవనాల మార్కెట్ స్థితిగతులపై ఈ వారం విశాలభారతి రియల్ టాక్ ప్రత్యేక కథనం.

నివాసం ఉండే ఇల్లు, పరిసరాలను బట్టి ఉన్నత జీవన ప్రమాణాలకు సూచిస్తాయి. ఒకప్పటి మూస ధోరణి ఆలోచనలను పక్కనపెట్టి... సొంతింటిని రాజసౌధాలకు తీసిపోని విధంగా చూసి కొనుగోలు చేస్తున్నారు. సిటీకి దూరంగా ఉన్నా ఫర్వాలేదు కానీ సౌకర్యాలు, వసతులు, రవాణా సదుపాయాలు అన్నింటి కంటే మెరుగ్గా ఉండాల్సిందే. ఆఫీసులకు దగ్గరగా ఉండాలి, సిటీకి మధ్యలో ఉండాలనే ఆలోచనలకు స్వస్తి చెప్పి... నగర శివారులు దాటి సొంతిళ్లను కొనుగోలు చేస్తున్నారు. దీనికి సిటీలో తగ్గిన భూముల లభ్యత, పెరిగిన భూముల ధరలు కూడా కారణం కావడంతో... హైదరాబాద్ శివారులన్నీ కూడా ఖరీదైన ప్రాంతాలు కావడానికి కారణమైతున్నాయి. ఐటీ కారిడార్ సమీపంలో ఉండే ప్రాంతాలన్నీ కూడా లగ్జరీయస్ రెసిడెన్షియల్ జోన్లుగా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూరా ఉన్న అవుటర్ రింగు రోడ్డు వెంబడి విస్తరిస్తున్న రెసిడెన్షియల్ ప్రాంతాలన్నీ కూడా విలాసవంతమైన విల్లాలు, ఆకాశహర్మ్యాలకు వేదిక అవుతుంటే... విదేశాల్లో కనిపించే మోడ్రన్ గేటెడ్ కమ్యూనిటీలు ఇక్కడ దర్శనమిస్తున్నాయి.



**విల్లాలకు నిలయంగా ఓఆర్ఆర్...**

158 కిలోమీటర్ల మేర విస్తరించిన అవుటర్ రింగు రోడ్డుతో నగర రవాణా సదుపాయాలు ఎంతగానో అభివృద్ధి చెందాయి. సిటీకి చేరుకునేందుకు ఇదే ప్రధాన రహదారుల్లో ఒకటిగా మారుతుంది. ఈ క్రమంలో నగరంలో పెరుగుతున్న జనాలు, వాహనాల రద్దీ, వాతావరణ కాలుష్యం దృష్ట్యా శివారు ప్రాంతాల వైపు ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు సిటీతో పోల్చితే ధరల్లో భారీ వ్యత్యాసం ఉండటంతో తక్కువ మొత్తంలో వెచ్చించి మంచి ఇంటిని కొనుగోలు చేసుకునే వెసులుబాటు కోసం ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో సాధారణ ఇండిపెండెంట్ భవనాల్లో లోపిస్తున్న భద్రతా, నిర్మాణ శైలి కారణంగా... 24గంటల సెక్యూరిటీ, ఆధునాతన వసతులు ఉండే గేటెడ్ కమ్యూనిటీలు కొనుగోలుదారులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా కరోనా సమయంలో అపార్టుమెంట్లలో ఎదురైన ఇబ్బందులు, లాక్ డౌన్‌తో ఇంటికి చేరిన ఆఫీస్ కల్చర్‌తో విశాలవంతమైన భవనాలతోపాటు, లగ్జరీ జీవనాన్ని అందించేలా సొంతిళ్లు ఉండాల్సిందే. దీంతో ఓఆర్ఆర్ వెంబడి కొత్తగా విస్తరించిన రెసిడెన్షియల్ ప్రాంతాలన్నీ కూడా విల్లా భవనాలకు నిలయంగా మారాయి. ప్రధానంగా ఐటీ కారిడార్, శంషాబాద్ ఎయిర్ పోర్టు, కోకాపేట్, అప్పా జంక్షన్, కిస్మత్ పురా, మోకిలా, రాయదుర్గం, రాజేంద్రనగర్, హిమయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, బండ్లగూడ జాగీర్, ఆదిభట్ల, తుక్కుగూడ, కీసర, కండ్లకోయ, మేడ్చల్, పటాన్ చెరు వంటి పరిసర ప్రాంతాలకు 510 కిలోమీటర్ల రేడియస్‌లో విల్లా కల్చర్ అనూహ్య రీతిలో పెరిగింది. దీనికి అనుగుణంగానే నిర్మాణ సంస్థలు కూడా అదే తీరుగా విల్లాలను డెవలప్ చేయడానికి ప్రాధాన్యతనిచ్చాయి. ఓఆర్ఆర్ వెంబడి ఉన్న 21 ఇంటర్ జంక్షన్లలో విల్లా ప్రాజెక్టులు నిర్మాణాలు పుంజుకున్నాయి. వందల సంఖ్యలో విల్లా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. కొనుగోలుదారుల ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా విల్లా ప్రాజెక్టుల దొరుకుతుండటంతో... రెండేళ్లుగా ఈ సెగ్మెంట్‌లో భారీగా క్రయవిక్రయాలు నమోదు అవుతున్నాయి.

**హై'రైజింగ్'...**

నగరంలో హైరైజ్ భవనాల ట్రెండ్ శరవేగంతో విస్తరిస్తోంది. మేఘాలను తాకేంత ఎత్తులో భవనాలు నిర్మించడానికి బిల్డర్లు పోటీ పడుతున్నారు. సిటీలో ప్రస్తుతం 52 అంతస్తుల ఎత్తుకు భవనాలకు వ్యాప్తి చెందాయి. అయితే కొనుగోలుదారుల నుంచి అనూహ్య స్పందన రావడంతోనే ఈ ప్రాజెక్టులు గణనీయంగా పెరగడానికి కారణమని నిర్మాణ సంస్థలు చెబుతున్నాయి. నిర్మాణ దశలోనే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా 60కి పైగా హైరైజ్ ప్రాజెక్టులు ఉండగా.... దేశంలోనే అత్యధికంగా ఆకాశహర్మ్యాలను కలిగిన నగరాల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో బెంగుళూరు, ఢిల్లీ నగరాలు ఉండగా... అగ్రస్థానంలో ముంబై నిలవడం హైదరాబాద్‌లో కొత్త కల్చర్‌కు ఉన్న ఆదరణ ఏపాటితో తెలిసిపోతుంది. ఇప్పటివరకు కేవలం ఐటీ కారిడార్ ప్రాంతాల్లోనే ఎక్కువగా హైరైజ్ భవనాలు విస్తరించి ఉండేవి. కానీ ఏడాదిన్నర కాలంగా నగర వ్యాప్తంగా ముఖ్యంగా ఈస్ట్ సిటీ కేంద్రంగా ఆకాశ హర్మ్యాలు నిర్మాణం జరుగుతున్నాయి. ఎల్బీ నగర్ నుంచి ఉప్పల్ వరకు, కోర్ సిటీతోపాటు మియాపూర్, చందానగర్ వరకు కనీసం 25 అంతస్తుల భవనాలు 15కు పైగా ఉన్నాయి. ఇక బిల్డర్ల ప్రణాళికలు రూపొందించిన హైరైజ్ భవనాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య 80కి చేరుతుందని రియల్ వర్గాలు చెబుతున్నాయి. ఒకప్పుడు దేశీయంగా ముంబై, బెంగుళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో మాత్రమే కనిపించే ఈ భవనాలు ఇప్పుడు ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ఉండటంతోనే కొనుగోలుదారులు ముందుకు వస్తున్నారు. దీంతో ఆనతి కాలంలోనే ఈ సెగ్మెంట్‌లో నిర్మాణ రంగం వేగంగా దూసుకుపోతుందని మార్కెట్ వర్గాలు వివరించాయి.



### రాజ సౌధాలను తలపించే రాజపుష్ప...

హార్ట్ ఆఫ్ ద హైదరాబాద్ లాంటి ఐటీ కారిడార్‌లో అత్యధిక ల్యాండ్ బ్యాంక్‌తో లగ్జరీయస్ హైరైజ్ ప్రాజెక్టులను ఇప్పటివరకు నిర్మించాం. రెసిడెన్షియల్, వరల్డ్ క్లాస్ ఆఫీస్ స్పేస్‌కు చిరునామాగా రాజపుష్ప ప్రాపర్టీస్ నిలిచేలా ప్రాజెక్టులను పూర్తి చేశాం. మెరుగైన జీవన ప్రమాణాలు, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, అన్నింటి కంటే ముఖ్యంగా ఇతర మెట్రో నగరాలకు ఏమాత్రం తీసిపోని విధంగా హైరైజ్ ప్రాజెక్టులను చేపట్టడమే ప్రత్యేకతను సాధించాం. ఒకప్పుడు బెంగుళూరు నగరం వైపు అడుగులు వేసిన కంపెనీలు హైదరాబాద్ వైపు మొగ్గు చూపుతున్నాయి. దీంతో కమర్షియల్, రెసిడెన్షియల్ సెగ్మెంట్ పరిధి భారీగా పెరిగింది. సాధారణ ఇండిపెండెంట్ ఇండ్లలో ఉన్నవారు కూడా స్పేసియస్ విల్లాలకు అప్ గ్రేడ్ అవుతున్నారు. దీంతో లగ్జరీ విల్లా, వరల్డ్ క్లాస్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులకు ఆదరణ వస్తోంది. మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అల్ట్రా మోడ్రన్ లగ్జీరియస్ హైరైజ్ ప్రాజెక్టులను చేపడుతున్నాం.

శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్, రాజపుష్ప ప్రాపర్టీస్



### సిటీ నలువైపులా విల్లా ప్రాజెక్టులు...

నిర్మాణ రంగంలోకి ఏపీఆర్ గ్రూప్ అడుగుపెట్టిన ఆనతి కాలంలోనే 5 మెగా లగ్జరీ విల్లా ప్రాజెక్టులతో సుమారు 3.5మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాన్ని పూర్తి చేశాం. మరో 6 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. సిటీ చుట్టూరా విలాసవంతమైన విల్లా ప్రాజెక్టులకు అనుకూలంగా ఉంది. ఇప్పటివరకు పటాన్ చెరు సమీపంలోనే ఎక్కువ ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువచ్చాం. కానీ రెండేళ్లుగా సిటీ నలువైపులా ఏపీఆర్ ప్రాజెక్టులను విస్తరించడంపై దృష్టి సారించాం. పటాన్‌చెరు, బాచుపల్లి, కొల్లూరు, సాగర్ హైవే, గాగిల్లాపూర్, వనస్థలిపురం, ముచ్చెర్ల, శ్రీశైలం హైవే వంటి ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డూప్లెక్స్, ట్రిపులెక్స్ విల్లా ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. విల్లా ప్రాజెక్టులకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని అఫర్డబుల్ రేంజ్ నుంచి హై ఎండ్ ప్రాజెక్టులతో మార్కెట్లోకి రానున్నాం. దానికి తగినట్లుగానే కొనుగోలుదారులు కూడా వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా విల్లా ప్రాజెక్టులను ఎంపిక చేసుకుంటున్నారు.


ఆవుల సంజీవరెడ్డి, డైరెక్టర్, ఏపీఆర్ గ్రూప్



### అతిపెద్ద హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు

దక్షిణ భారతంలోనే అతి ఎత్తైన హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టును నిర్మిస్తున్నాం. నగరవాసులకు విలాసవంతమైన జీవనాన్ని అందించేలా ఎల్బీ నగర్ కేంద్రంగా అందుబాటులోకి తీసుకువస్తున్నాం. 11 భారీ టవర్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఒక్కో టవర్‌ను 33 అంతస్తులతో, మొత్తంగా 3576 యూనిట్లతో డబుల్, త్రిపుల్, క్వాడ్రపుల్(నాలుగు), క్వింటాపుల్(ఐదు) బెడ్రూంలు కలిగిన ఆధునిక నివాసాల నిర్మాణం జరుగుతోంది. ఈస్ట్ సిటీలో స్కై విల్లాలు కలిగి ఉన్న తొలి ప్రాజెక్టు కూడా మాదే. 1.31లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే హైరైజ్ క్లబ్ హౌజ్‌తోపాటు పూర్తి స్థాయిలో హైరైజ్ ఫ్లాట్లు, స్కై విల్లాలను ప్రతి ఫ్లాట్‌కు వెంటిలేషన్ అందించేలా 75శాతం ఓపెన్ స్పేస్‌తో పర్యావరణహితంగా ప్రాజెక్టును చేపట్టాం.


యెర్రం విజయ్ కుమార్, ఎండీ, వాసవి గ్రూప్



### విలాసాల్లో రాజీ పడకుండా...

మెరుగైన రవాణా, ఆధునిక వసతులతో కూడిన ప్రాజెక్టులకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతారు. ఒకప్పటిలాగా ఇండిపెండెంట్ ఇండ్ల కంటే ఎక్కువగా గేటెడ్ కమ్యూనిటీల వైపు మొగ్గుచూపుతున్నారు. ఎందుకంటే సాధారణ ఇండిపెండెంట్ ఇండ్లలలో దొరికే వసతులన్నీ కూడా... ఆ ఒక్క ఇంటికే పరిమితం అవుతాయి. అందరూ అన్నింటిని సమకూర్చుకోలేరు. కానీ సమూహిక రెసిడెన్షియల్ ప్రాజెక్టులలో అందరికీ అన్ని సౌలతులు పొందే వీలు ఉంటుంది. వ్యక్తిగత నిర్మాణంలో అదనపు ఖర్చులు, నిర్వహణ భారం వంటి కారణాల చేత స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్, క్లబ్ హౌజ్, ఇండోర్ స్టేడియాలను ఏర్పాటు చేసుకోవడం ఖరీదైన వ్యవహారమే. అందుకే ఇలాంటి ఆధునిక జీవనాన్ని అందించే సౌలతులు దొరికే గేటెడ్ కమ్యూనిటీలను ఎక్కువగా ఎంపిక చేసుకుంటున్నారు. ప్రస్తుతం హరిహర నుంచి లగ్జరీ విల్లా, హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం.

యాదవరెడ్డి, చైర్మన్ శ్రీసాయి హరిహర ఎస్టేట్స్....



### అభిరుచికి తగినట్లుగా విల్లా ప్రాజెక్టులు...

హైదరాబాద్ కేంద్రంగా నిర్మాణ శైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఒకప్పటిలాగా సాధారణంగా కనిపించే అపార్టుమెంట్ల కంటే ఎత్తైన భవనాలు, ఆకట్టుకునే విల్లాలకు జనాలు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే అప్పా జంక్షన్, కిస్మత్ పురా, మణికొండలో మూడు విల్లా ప్రాజెక్టులతో మార్కెట్లోకి వచ్చాం. విశాలవంతంగా ఉండటంతోపాటు, మెరుగైన జీవనశైలికి అనుగుణంగా అందుబాటు ధరల్లో ఉండటమే ఈ ప్రాజెక్టుల ప్రత్యేకత. కరోనా తర్వాత విల్లా ప్రాజెక్టులకు పెరిగిన ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఐకానిక్‌గా నిలిచేలా విల్లా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాం.

నర్సయ్య, ఎండీ,
శాంతాశ్రీరాం నిర్మాణ సంస్థ




# స్కంద అనే టైటిల్ కు నా శిరస్సు వంచి భక్తి భావం తెలియజేస్తున్నా

**ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నందమూరి బాలకృష్ణ**



బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లతో ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పించడంలో దిట్ట. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లు చేయడంలో స్పెషలిస్ట్ అయినప్పటికీ తన సినిమాల్లో తగిన వినోదం, ఫ్యామిలీ డ్రామా ఉండేలా చూసుకుంటారు. బోయపాటి 'స్కంద' కోసం ఎనర్జిటిక్ & మాస్ ఉస్తాద్ రామ్ పోతినేనితో చేతులు కలిపారు. రాపో హైఆక్టేన్ ఎనర్జీ, ఉబర్ స్టయిల్ కి చిరునామా. రామ్ 'స్కంద' కోసం అన్ బిలీవబుల్ గా మాస్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. రాపో డిఫరెంట్ షేడ్స్‌లో కనిపిస్తున్నారు. పోస్టర్స్ లో అల్ట్రా మాస్‌తో పాటు క్లాస్ లుక్స్‌లోనూ అదరగొట్టారు. కండలు తిరిగిన శరీరంతో పవర్ ఫుల్ లుక్ లో ఎక్స్ టార్డినరిగా కనిపించారు. ఈ కాంబో & కంటెంట్ 'స్కంద' మాస్, ఫ్యామిలీ ఆడియన్స్ ని సమానంగా అలరిస్తుందని సూచిస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ శిల్పా కళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంటుకు ప్రత్యేక అతిథిగా బాలకృష్ణ హాజరయ్యారు. ప్రీ రిలీజ్ ఈవెంటు ఘనంగా జరిగింది. ఈ ఈవెంటులో బాలకృష్ణ స్కంధ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ... స్కంద అనే టైటిల్ కు నా శిరస్సు వంచి భక్తి భావం తెలియజేస్తున్నాను. మా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన స్కంధ చిత్రం సూపర్ సక్సెస్ ను అందుకోవాలి. ఈ ఈవెంట్ లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది. మా కాంబినేషన్ లో సింహ, లెజెండ్, అఖండ చేశాం. కొత్త తరహా సినిమాలను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యావాదాలు. తెలుగు సినిమాలు మన దేశంలోనే కాదు.. విదేశాల్లో కూడా పట్టం కడుతున్నారు. మా నాన్నగారి సినిమాలు కూడా చలన చిత్ర అభివృద్ధి కోసం ఎన్నో ప్రయోగాలు చేశారు. తమ్ముడు రామ్ పోతినేని యాక్ట్ చేసి.. నాకు ఒక ఛాలెంజ్ వదిలారు. ఆయన తెలంగాణ నేపథ్యంలో ఓ సినిమా చేయడం... నేనూ భగవంత్ కేసరిలో తెలంగాణ యాసలోనే మాట్లాడటం. నేను డిగ్రి చదివితే.. ఆయన పీహెచ్ డీ చేశాడు. యువతకు మెచ్చే సినిమాలు చేస్తున్నాడు రామ్. తమన్ గురించి చెప్పనక్కరలేదు. అఖండ చెప్పింది. బాక్సులు బద్దలైపోయాయి. ఇక్కడ ఒక తిక్కకు లెక్కలేని రామ్ పోతినేని... 2006లో దేవదాసు ఓపెనింగ్ కు వచ్చాను. ఇప్పుడు స్కంధ ప్రీ రిలీజ్ ఈవెంటు వచ్చాను. ఇలాంటి ఎన్నో మంచి సినిమాలు చేయాలని.. అన్ని రకాల సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.

# జాతీయ అవార్డ్స్ విజేతలందరికీ అభినందనలు



69వ జాతీయ అవార్డ్స్ విజేతలందరికీ అభినందనలు. జాతీయ ఉత్తమ నటుడు అవార్డ్ పొందిన అల్లు అర్జున్ గారికి అభినందనలు. ఫస్ట్ టైమ్ ఒక తెలుగు హీరోకి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావడం అల్లు అర్జున్ గారికి తెలుగు చిత్ర పరిశ్రమకు గ్రేట్ మూమెంట్. జాతీయ అవార్డులు పొందిన 'ఆర్ఆర్ఆర్' టీమ్ అందరికీ పేరుపేరునా అభినందనలు. రాజమౌళి గారు ప్రతి సినిమాతో తెలుగు సినిమాని మరోస్థాయికి తీసుకెళుతున్నారు. అందుకు రాజమౌళి గారికి ప్రత్యేక అభినందనలు. దేవీశ్రీ ప్రసాద్ గారికి స్పెషల్ కంగ్రాజులేషన్స్. దేవిశ్రీ తో మాది గ్రేట్ జర్నీ. ఎన్నో విజయవంతమైన చిత్రాలు చేశాం. పుష్ప సినిమాకి దేవిశ్రీ కి నేషనల్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా వుంది. ఉప్పెన చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు బుచ్చిబాబు, టీం అందరికీ అభినందనలు. మొదటి సినిమాతోనే బుచ్చిబాబుకు, అలాగే ఫస్ట్ టైం మైత్రీ మూవీ మేకర్స్ కి నేషనల్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా వుంది. కొండపొలం సినిమా లోని పాటకు అవార్డ్ పొందిన చంద్రబోస్ గారికి అభినందనలు. మొన్ననే ఆస్కార్ అవార్డ్ తీసుకొచ్చారు. ఇప్పుడు నేషనల్ అవార్డ్ తీసుకోబోతున్నారు. తెలుగు సినిమాకి ఇన్ని అవార్డులు రావడం, ఇవాళ ఇండియన్ సినిమాలో తెలుగు సినిమాకి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేసిన మీ అందరికీ ధన్యవాదాలు, అభినందనలు''. : నిర్మాత దిల్ రాజు



# మీ గంగూ ఎప్పుడూ మీతోనే!

**బాలీవుడ్ బ్యూటీ అలియాభట్ కి టాలీవుడ్ ఏ స్థాయిలో పెద్ద పీట వేస్తుందో చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్ ఆర్ ఆర్' లో సీతమ్మ పాత్రలో మెప్పించినప్పటి నుంచి ఏ అగ్ర హీరో సినిమా చేసినా..ఆయన సరసన అలియాభట్ పేరు వినిపిస్తుంది. ఆమె నటిస్తుందా? లేదా? అన్నది తర్వాత సంగతి ముందు అలియాభట్ పేరుని తెరపైకి తెచ్చేస్తున్నారు. దర్శకులు కూడా అలియా అయితేనే బాగుంటుందని భావిస్తున్నారు. ఇలా అమ్మడు హిందీ నటి అయినా భాషతో సంబంధం లేకుండా టాలీవుడ్ లోనూ జోరు చూపిస్తోంది. అమ్మడిలో ప్రతిభనే ఆ స్థాయికి తీసుకెళ్లింది. ఎలాంటి పాత్ర అయినా ఆలవోకగా పోషించగల నటి. అందుకే హాలీవుడ్ లోనూ అవకాశాలు అందుకుంటుంది. 69వ జాతీయ అవార్డు వేడుకల్లో ఉత్తమ నటి అవార్డు కూడా అందుకోగల్గింది. 'గంగూబాయి కతియావాడి'కి గానూ అవార్డు కైవసం చేసుకుని మరోసారి పాన్ ఇండియాలో సంచలనమైంది. రెండు రోజుల నుంచి ప్రశంసల వర్షంలో తడిసి ముద్దవుతుంది. అభినందనలు అందుకోవడంతోనే సమయమంతా సరిపోయింది. తాజాగా ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుని ఓ ఆసక్తికర పోస్ట్ చేసింది. 'నన్ను ఎంతగానో ఆదరిస్తోన్న ప్రేక్షకులకి రుణపడి ఉంటాను. ఈ జాతీయ వార్డు మీదే. మీరు లేకపోతు ఈ అవార్డు లేదు. నేను ఉండేదాన్ని కాదు. ఇంత గుర్తింపు కు ప్రధాన కారకులు ప్రేక్షకులు మాత్రమే. వాళ్ల ఆదరించారు కాబట్టి ఇవన్నీ అని భావోద్వేగానికి గురైంది. వీలైంతకాలం వినోదం పంచడానికి సిద్దంగా ఉంటాను. ఎప్పటికీ నేను మీ గంగూనే. ఈ సినిమా నాకు అందించిన సంజయ్ లీలా భన్సాలీకి..ఇతర చిత్ర బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు' అని అంది. అలియాభట్ కెరీర్ లో గంగూబాయి కతియావాడి ఓ మైల్ స్టోన మూవీ. ఇదే అమ్మడి తొలి లేడీ ఓరియేంటెడ్ చిత్రం. గంగూబాయి అనే ఓ మాఫియా డాన్ మహిళ జీవిత కథ ఆధారంగా ఈ సినిమాని దర్శకుడు సంజయ్ లీల భన్సాలీ తెరకెక్కించారు. రిలీజ్ అనంతరం బాక్సాఫీస్ ని వసూళ్లతో షేక్ చేసింది. కోవిడ్ సంక్షోభంతో సక్సెస్ లేక విలవిలాడుతోన్న సమయంలో గంగూబాయి సక్సెస్ తో బాలీవుడ్ కి ఊపిరి పోసిన చిత్రమిది.**



# బెదరులంక 2012 జీవితంలో నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చింది

**: - హీరో కార్తికేయ**

యువ కథానాయకుడు కార్తికేయ గుమ్మకొండ, 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి జంటగా నటించిన సినిమా 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి. యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. థియేటర్లలో శుక్రవారం విడుదలైన ఈ సినిమాకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం శనివారం సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ ''మా సినిమాను ప్రేక్షకులకు దగ్గర చేసిన, మాకు ఎంతో మద్దతుగా నిలిచిన మీడియా మిత్రులకు థాంక్స్. 'బెదరులంక 2012' విజయం జీవితంలో నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చింది. నేను థియేటర్లకు వెళ్లాను. హౌస్ ఫుల్ కావడం చూసి సంతోషం వేసింది. దర్శకుడు ఇతనే అని క్లాక్స్ ని పరిచయం చేయగా... అందరూ క్లాప్స్ కొట్టారు. ఇప్పుడు మెం రిలాక్స్డ్ గా ఉన్నాం. నాకు ఈ సినిమా ఇచ్చిన నిర్మాత బెన్నీ గారికి థాంక్స్. నాకు ఎంతో సపోర్ట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్'' అని అన్నారు. బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ ''మీడియా మిత్రులకు, ప్రేక్షకులకు, మా సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్. మా సినిమా విజయవంతం కావడం సంతోషంగా ఉంది'' అని అన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ ''సక్సెస్ అయ్యాక ఏం మాట్లాడాలో నాకు తెలియదు. నా కథను నమ్మిన బెన్నీ గారికి, కార్తికేయ గారికి, మా టీం అందరికీ థాంక్స్. సాయి ప్రకాష్, సన్నీ కూరపాటి... మా సినిమాటోగ్రాఫర్లకు, మణిశర్మ గారికి కూడా థాంక్స్. మా సినిమా 'బెదురులంక 2012'లో సెకండాఫ్ బావుందని, నవ్వుతున్నారని అంతా చెబుతున్నారు. ఈ విజయం వెనుక టెక్నీషియన్లు కూడా ఉన్నారు. వాళ్ళకు కూడా థాంక్స్. ఇప్పుడు స్క్రీన్స్ పెంచుతున్నారని చెబుతున్నారు. మా సినిమా ఇంకా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. కార్తికేయ, నేహా శెట్టి నాకు ఫ్రెండ్స్. వాళ్ళతో పని చేయడం కంఫర్టబుల్. నాకు తొలి అవకాశం ఇచ్చిన మా నిర్మాత బెన్నీ గారికి థాంక్స్'' అని అన్నారు.



# హలో బేబీ ప్రారంభం

ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై కాండ్రేగుల ఆది నారాయణ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నంబర్.7 చిత్రం "హలో బేబీ". ఈ చిత్రం ప్రారంభోత్సవం ప్రముఖ దర్శకుడు యాదకుమార్ క్లాప్ తో ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. రాంగోపాల్ రత్నం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో అరోరాశ్రీ హీరోయిన్ గా ప్రముఖ పాత్రలో నటిస్తుంది. ఈ సందర్భంగా నిర్మాత కాండ్రేగుల.." ఆదినారాయణ మాట్లాడుతూ ఇప్పటికి ఆరు చిత్రాలు నిర్మించాను. డిస్ట్రిబ్యూటర్ గా అనేక చిత్రాలను రిలీజ్ చేసాను. ఇది నా బ్యానర్ లో ఏడవ సినిమా. దర్శకుడిగా రాంగోపాల్ రత్నంను వెండితెరకు పరిచయం చేస్తున్నాను. ఈ చిత్రం కథ ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో రాలేదు. ఇలాంటి ఒక కథ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. కెమెరామెన్ గా రమణ, మ్యూజిక్ డైరెక్టర్ గా నితిన్, ఎడిటర్ గా సాయిరాం తాటిపల్లి తదితర టాలెంటెడ్ టెక్నీషియన్స్ మా చిత్రానికి పనిచేస్తున్నారు" అన్నారు. దర్శకుడు రాంగోపాల్ రత్నం మాట్లాడుతూ..'' ఇదొక హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రం. ఈ సినిమాలో నటిస్తున్న హీరోయిన్ అరోరాశ్రీ కి మంచి పేరు వస్తుంది, ఇలాంటి మంచి కథతో చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ కథ వినగానే కచ్చితంగా చేయాలి అనే సంకల్పంతో ఈ సినిమాను కసితో చేస్తున్నాను" అన్నారు.




# 'సికాడా' ఫస్ట్ లుక్ పోస్టర్

తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియన్ ప్రాజెక్టులు రూపొందుతున్నాయి. ఈ క్రమంలోనే అందరినీ ఓ కొత్త కాన్సెప్ట్‌తో పలకరించేందుకు 'సికాడా' అనే చిత్రం రాబోతోంది. ఒకే టైటిల్, ఒకే కథ, 4 విభిన్న భాషలు, 24 విభిన్న ట్యూన్స్‌తో రాబోతోన్న ఈ మూవీ విడుదలకు ముందు సంచలనాలు సృష్టించేలా కనిపిస్తోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు చందూ మొండేటి, యంగ్ హీరో సోహెల్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్, నటీనటుల లుక్స్, గెటప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సికాడా యూనిట్‌లో అంతా కూడా కొత్త వారే. శ్రీజిత్ ఎడవనా దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. తీర్నా ఫిల్మ్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వందనా మీనన్, గోపకుమార్ పి నిర్మిస్తున్న ఈ చిత్రంలో రజిత్ సిఆర్, గాయత్రి మయూర, జైస్ జోస్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా షూటింగ్ బెంగుళూరు, అట్టపాడి, వాగమోన్, కొచ్చి తదితర ప్రాంతాల్లో జరిగింది.

# గొప్ప సందేశంతో 'ఓటు'



హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్నచిత్రం 'ఓటు'. 'చాలా విలువైనది' అనేది ట్యాగ్ లైన్. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మాణంలో రవి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ఈ సినిమా టీజర్ ని విడుదల చేశారు. 'మనదేశంలో కుల మత ప్రాంతీయ అభిప్రాయబేధాలు లేకుండా జరుపుకునే ఏకైక పండగ.. ఎన్నికల పండగ' అనే డైలాగ్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్ లో పొలిటికల్ ఎలిమెంట్స్ తో పాటు ఫ్యామిలీ, లవ్ ఎమోషన్స్ కూడా అలరించాయి. ''మందుకు నోటుకు ఓటు అమ్మకోవడం కరెక్ట్ కాదు కదా ? ఓటు అనేది హక్కు కాదు మన బాధ్యత' లాంటి డైలాగులు ఆలోచింపచేసేలా వున్నాయి. హృతిక్ శౌర్య టీజర్ లో ప్రామిసింగ్ స్క్రీన్ ప్రజన్స్ తో ఆకట్టుకున్నారు. అనుభవం వున్న నటుడిలా తన పాత్రలో ఒదిగిపోయారు. హృతిక్ శౌర్య, తన్వి నేగి కెమిస్ట్రీ కూడా బ్యూటీఫుల్ గా వుంది. గోపరాజు రమణ కీలక పాత్రలో కనిపించారు. నేపథ్య సంగీతం, కెమరాపనితనం ఆకట్టుకున్నాయి. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న ఈ టీజర్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. హృతిక్ శౌర్య మాట్లాడుతూ.. టీజర్ ని లాంచ్ చేసిన ఆర్పీ పట్నాయిక్ గారికి కృతజ్ఞతలు. దర్శకుడు రవి గారు నాపై ఎంతో నమ్మకం పెట్టారు. ఆయనకి కృతజ్ఞతలు' తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.